మొదటి పేజి తరువాయి

# ఏపీ బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబే

ట్రంప్ సుంకాల నేపథ్యంలో రాష్ట్రంలో ఆక్వా మార్కెట్‌ను కాపాడుకునేందుకు ప్రభుత్వం తరఫున మద్దతు ఇవ్వడమే కాకుండా రష్యా, చైనా, యూరోపలలో ప్రత్యామ్నాయ మార్కెట్లను అన్వేషిస్తామని లోకేశ్ చెప్పారు. ఈ క్రమంలో ఎదురయ్యే సవాళ్లను సవాలుగా తీసుకుంటామని చెప్పారు. స్టాన్‌ఫోర్డ్ చదువుతోపాటు యువగళం పాదయాత్ర సవాళ్లను ఎదుర్కొనే మార్గాలను నేర్పిందన్నారు. తీవ్రమైన నేరాలకు 30 రోజులపాటు జైలు శిక్ష అనుభవించిన ముఖ్యమంత్రులు, మంత్రులను పదవీచ్యుతులను చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం ప్రతిపాదించనున్న చట్టసవరణ బిల్లు దుర్వినియోగం కాదనే తాము నమ్ముతున్నామన్నారు. సీపీఆర్‌కే మా మద్దతు...: ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కే టీడీపీ మద్దతు ఇస్తుందని లోకేశ్ స్పష్టం చేశారు. “మాది కొత్తగా ఏర్పడిన రాష్ట్రమైనప్పటికీ పెట్టుబడుల ఆకర్షణలో ఇతర అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పోటీపడుతున్నాం. ఫార్చ్యూన్ 500 కంపెనీలతో పాటు ఇతర ప్రముఖ సంస్థలు ఏపీ వైపు చూస్తున్నాయి. స్పేస్ సెక్టార్ అభివృద్ధికి ఇటీవల 200 ఎకరాల భూమిని కేటాయించాం. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థను కర్ణాటక తిరస్కరించాకే ఏపీ ప్రభుత్వం ఆహ్వానించింది.” అని అన్నారు. తమ ప్రభుత్వం త్రిభాషా విద్యా విధానానికే కట్టుబడి ఉంటుందని లోకేశ్ స్పష్టం చేశారు. కాగా, అమరావతి నిర్మాణానికి రైతుల అంగీకారంతోనే 35 వేల ఎకరాలు సమీకరించామని లోకేశ్ వెల్లడించారు. జనవరిలో అమరావతికి దేశంలోనే మొట్ట మొదటి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ రాబోతోందని తెలిపారు. ఏపీ సర్వతోముఖాభివృద్ధికి శాయశక్తులా పాటుపడుతున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. టీడీపీ చెన్నై అధ్యక్షుడు చంద్రశేఖర్‌ను కలుసుకున్న లోకేశ్.. పార్టీ నేతలు, అభిమానుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

### తప్పుచేస్తే ఎవరినీ క్షమించరు

‘భారత్ మల్టీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఆవిష్కృతమవుతున్న తరుణంలో పారదర్శకమైన రాజకీయాలు అవసరమని మేం బలంగా విశ్వసిస్తున్నాం. రాజకీయ నాయకులపై ఉన్న కేసులకు సంబంధించి ఏడాదిలోగా విచారణ పూర్తిచేసి, తీర్పు ఇవ్వాలని సుప్రీంకోర్టు గతంలో మార్గదర్శకాలిచ్చింది. దురదృష్టవశాత్తు అది అమలు కావడంలేదు. ఏపీలో ఎవరినీ ఉద్దేశపూర్వకంగా జైలులో పెట్టాలని భావించడం లేదు. అదే సమయంలో తప్పుచేస్తే శిక్ష తప్పదు. ముఖ్యమంత్రి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని మేం ప్రతీకార రాజకీయాలు చేయబోము. నేను తప్పు చేసినా చంద్రబాబు నన్ను జైలుకు పంపుతారు’ అని లోకేశ్ వెల్లడించారు.

### ఏపీ ప్రయోజనాలే ముఖ్యం

తమకు ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని, వారిపట్ల తమకున్న నిబద్ధత వల్లే నాలుగు దశాబ్దాలపాటు వారి హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకోగలిగామని లోకేశ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ మిగిలిన ప్రాంతీయ పార్టీల కంటే భిన్నమైందని, తరాలు మారినా తామంతా కలిసికట్టుగానే ముందుకు సాగుతామని చెప్పారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన వారిలో 50 శాతం మంది తొలిసారి ఎమ్మెల్యేలేనని, 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారని తెలిపారు. అంకితభావం కలిగిన కొత్త తరాన్ని తాము రాజకీయాల్లోకి తెస్తున్నామని ఆయన తెలిపారు.

## ఏపీలో 11 మంది ఐఏఎస్‌ల బదిలీ... టీటీడీకి కొత్త ఈవో

ఈవోగా సీనియర్ అధికారి అనిల్ కుమార్ సింఘాల్‌ను నియమించారు. ప్రస్తుతం టీటీడీ ఈవోగా పనిచేస్తున్న శ్యామలరావును సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేశారు. రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ ప్రకాశ్ స్థానంలో కృష్ణబాబును నియమించారు. రెవెన్యూ, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ముఖేశ్ కుమార్ మీనా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్, అటవీ పర్యావరణ శాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండే బాధ్యతలు చేపట్టనున్నారు. ఇతర ముఖ్య నియామకాల్లో భాగంగా, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనంతరామ్‌ను, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సౌరభ్ గౌర్‌ను ప్రభుత్వం నియమించింది. ఢిల్లీలోని ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్, పరిశ్రమలు, కార్మిక శాఖ కమిషనర్‌గా శేషగిరిబాబును నియమించారు. ఎండోమెంట్ రెవెన్యూ కార్యదర్శిగా హరి జవహర్‌లాల్‌కు బాధ్యతలు అప్పగించారు. గత కొద్ది రోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఐఏఎస్ అధికారుల పనితీరుపై సమీక్షలు జరిపారు. పరిపాలనలో వేగం పెంచేందుకు, అధికారుల పనితీరును మెరుగుపరిచేందుకు ఈ మార్పులు చేసినట్లు తెలుస్తోంది. పనితీరును ప్రామాణికంగా తీసుకుని, సమర్థులైన అధికారులకు కీలక బాధ్యతలు అప్పగించాలనే లక్ష్యంతో ఈ బదిలీలు చేపట్టినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

## భారత్‌ను చూసి నేర్చుకోండి.. మోదీ పాలసీపై ఇజ్రాయెల్ నిపుణుడి ప్రశంసలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌ను కూడా మాట్లాడేందుకు నిరాకరించడం ద్వారా, తన దేశ గౌరవానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారనే బలమైన సందేశాన్ని మోదీ పంపారని ఆయన వివరించారు. “దేశ గౌరవం అనేది కేవలం విలాసవంతమైన విషయం కాదు, అదొక కీలకమైన వ్యూహాత్మక ఆస్తి. మోదీ చర్యలు కఠినంగా అనిపించినా, భారత్‌ను తక్కువగా చూడటాన్ని అంగీకరించబోమని ఆయన స్పష్టం చేశారు” అని షలోమ్ తన వ్యాసంలో పేర్కొన్నారు. మరోవైపు, ఖాన్ యూనిస్‌లోని నాస్సెర్ ఆసుపత్రిపై దాడి విషయంలో ఇజ్రాయెల్ వైఖరి గందరగోళంగా, ఆత్రుతతో కూడుకున్నదిగా ఉందని ఆయన విమర్శించారు. ఇజ్రాయెల్ స్పందన కారణంగా అమాయకులను చంపామన్న సంకేతాలు ప్రపంచానికి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ దాడిలో 20 మంది ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ ప్రదర్శిస్తున్న నిబద్ధత, స్పష్టత ఇజ్రాయెల్‌కు ఆదర్శం కావాలని షలోమ్ సూచించారు.

## 70కి పైగా బీసీ కుల సంఘాల నేతలతో కవిత భేటీ

బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని, ఇందుకోసం ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో 70కి పైగా బీసీ కుల సంఘాల నాయకులతో ఈరోజు ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, ఎన్నికల ముందు కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. బీసీల రిజర్వేషన్ల అంశాన్ని కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పటివరకు పార్లమెంటులో ఎందుకు ప్రస్తావించలేదో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఆమె దుయ్యబట్టారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలోగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధంగా కల్పించాలని కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని బీసీ సంఘాలను కలుపుకొని, రిజర్వేషన్ల సాధన కోసం ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగుతామని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ల లక్ష్యం నెరవేరే వరకు తమ పోరాటం ఆగదని ఆమె తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల సాధనకు అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలు ప్రధానంగా చర్చించారు.

## ఉప రాష్ట్రపతి ఓటింగ్ ఏజెంట్లుగా రామ్మోహన్ నాయుడు, కిరణ్ రిజిజు, శ్రీకాంత్ షిండే

కనిపిస్తోంది. మరోవైపు, ఇండియా కూటమికి 311 మంది సభ్యుల బలం ఉండగా, మరో 45 మంది ఇతరులు ఉన్నారు. తాను ఏ పార్టీకి చెందినవాడిని కాదని, పార్టీలకు అతీతంగా విజ్ఞతతో ఓటు వేయాలని జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఇప్పటికే ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో క్రాస్ ఓటింగ్ జరిగి ఏమైనా సమీకరణాలు మారతాయా అని రాజకీయ విశ్లేషకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. అయినప్పటికీ, సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీఏ అభ్యర్థికే విజయావకాశాలు మెండుగా ఉన్నాయి.

## స్టాక్ ఎక్స్ఛేంజ్ లో బెల్ మోగించిన బాలకృష్ణ... తొలి సౌత్ హీరోగా అరుదైన ఘనత

ఒక ప్రత్యేక గుర్తింపు పొందారు. “ముంబై స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో చిరస్మరణీయ, మరపురాని ఘట్టం. ఈ రోజు నేను మా బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి ప్రతినిధులతో ముంబై పర్యటనలో భాగంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ని సందర్శించడం జరిగింది. ఆ సందర్భంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ అధికారులు చూపిన ఆత్మీయత, ఇచ్చిన గౌరవం నా హృదయాన్ని తాకింది. ప్రత్యేక ఆహ్వానం ఇచ్చి, నాకు స్టాక్ ఎక్స్ఛేంజ్ బెల్ మోగించే అవకాశాన్ని ఇచ్చారు. దక్షిణ భారతీయ నటుడిగా, హీరోగా ఈ వేదికపై బెల్ మోగించిన మొదటి వ్యక్తిగా నిలవడం నాకు గర్వకారణం మాత్రమే కాదు... ఇది నా తెలుగు ప్రజల ప్రేమ, ఆదరణ, ఆశీర్వాదాల ప్రతిఫలమని భావిస్తున్నాను. ఈ క్షణం నాకు మరపురానిది. ఇది వ్యక్తిగత ఘనత కాదని, మనందరి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని నమ్ముతున్నాను” అంటూ బాలయ్య వినమ్రంగా స్పందించారు.

## మీకు రివర్స్ వాకింగ్ తెలుసా? ఇలా నడిస్తే ఆరోగ్యానికి మేలు అంటున్న నిపుణులు!

రివర్స్ వాకింగ్? ఎప్పుడైనా ట్రై చేశారా? ఇలా నడిస్తే సూపర్ బెనిఫిట్స్ మీ సొంతం!

ప్రతి ఒక్కరూ సులభంగా చేసే వ్యాయామాల్లో వాకింగ్ ఒకటి. రోజూ కొంత సమయం నడవడం వల్ల శరీరానికి ఆరోగ్యకరమే కాకుండా, మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వీటితో పాటు వాకింగ్ వల్ల షుగర్?, రక్తపోటు, కీళ్ల నొప్పులు లాంటి ఎన్నో ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చని వివరిస్తున్నారు. అయితే ఇందులో బ్రిస్క్ వాకింగ్, రేస్ వాకింగ్, స్ట్రోల్ వాకింగ్ ఇలా బోలెడన్ని రకాలు ఉన్నాయి. కానీ, మీరెప్పుడైనా రివర్స్ వాకింగ్ ట్రై చేశారా? ఇలా రివర్స్? వాకింగ్ చేయడం వల్ల కూడా కొన్ని ప్రత్యేకమైన ప్రయోజనాలు ఉన్నాయని వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. రివర్స్ వాకింగ్ అంటే ఏంటి: మనం సాధారణంగా ముందుకు నడుస్తుంటాం. కానీ, అడుగులు వెనక్కి వేస్తూ వ్యతిరేక దిశలో నడవటమే రివర్స్ వాకింగ్. మామూలుగా నడిచేటప్పుడు అడుగు ముందుకు వేస్తే మొదట మడమ భాగం నేలకు ఆనుతుంది. ఆ తర్వాత కాలు మొత్తం నేలపై ఆనుతుంది.

# రాజకీయ అంశాల్లో జోక్యం చేసుకోబోం’

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా దాఖలు అయిన పరువు నష్టం దావా కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. తెలంగాణ రాష్ట్ర బీజేపీ దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. గత సంవత్సరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారంటూ రేవంత్ రెడ్డి ప్రచారం చేయడంపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు పిటిషన్ దాఖలు చేశారు. గత నెలలో ఇదే విషయమై ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టి వేసింది. ఈ ఉత్తర్వులను కాసం వెంకటేశ్వర్లు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. తాజాగా వాదనలు విన్న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాజకీయపరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని తేల్చి చెప్పింది. రాజకీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని, కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వెల్లడించింది. అసలేం జరిగింది : గత సంవత్సరం లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి బీజేపీపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రసంగంపై బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. బీజేపీకి పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. వీడియో, ఆడియో క్లిప్పింగ్‌లను కోర్టు సమర్పణ : బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల టైంలో చెప్పారని కాసం కాసం వెంకటేశ్వర్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రసంగం వీడియో, ఆడియో క్లిప్పింగ్‌లను సైతం వెంకటేశ్వర్లు కాసం కోర్టుకు సమర్పించారు. కేసును కొట్టేయాలని హైకోర్టును ఆశ్రయించిన రేవంత్ రెడ్డి : ఈ తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. దీంతో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని సీఎం హైకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ చేపట్టవద్దని, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాగే, కోర్టు హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని సీఎం కోరారు. రాజకీయ పరమైన అంశాల్లో జోక్యం చేసుకోం : రేవంత్ రెడ్డి పిటిషన్‌పై విచారణ జరిగిన హైకోర్టు బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావాను కొట్టివేసింది. హైకోర్టు ఉత్తర్వులను బీజేపీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్?ను డిస్మిస్ చేసింది. రాజకీయ పరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని సుప్రీంకోర్టు తెలిపింది. రాజకీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని, కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వెల్లడించింది.

# జీ20 దేశాల్లో భారత్‌దే రికార్డ్..

మొదటి పేజి తరువాయి



ఇందుకు ఎంతగానో దోహదపడ్డాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ కెరీర్ సర్వీస్ (ఎన్సీఎస్) పోర్టల్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ‘మెంటర్ టుగెదర్’, ‘క్విక్కర్’ సంస్థలతో కార్మిక మంత్రిత్వ శాఖ అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకుంది. ప్రస్తుతం ఎన్సీఎస్ పోర్టల్‌లో దాదాపు 52 లక్షల కంపెనీలు, 5.79 కోట్ల మంది ఉద్యోగార్థులు రిజిస్టర్ చేసుకున్నారని మంత్రి వివరించారు. ఈ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు 7.22 కోట్ల ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకువచ్చామని, ప్రస్తుతం 44 లక్షలకు పైగా ఉద్యోగాలు యాక్టివ్‌గా ఉన్నాయని ఆయన తెలిపారు. ఉద్యోగ సమాచారం అందించడమే కాకుండా ఉపాధికి సంబంధించిన అన్ని సేవలకు దీనిని ఒకే వేదికగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు పెద్దపీట వేసిందని మాండవీయ గుర్తుచేశారు. యువతలో నైపుణ్యం, ఉపాధి కోసం రూ. 2 లక్షల కోట్ల బడ్జెట్‌తో ఐదు ప్రధాన పథకాలను ప్రకటించిందని తెలిపారు. ఇందులో భాగంగా, రూ. 99,446 కోట్ల కేటాయింపులతో ప్రారంభించిన ‘ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన’ (పీఎం-వీబీఆర్‌వై) ద్వారా రాబోయే రెండేళ్లలో 3.5 కోట్ల ఉద్యోగాలు సృష్టించడం లక్ష్యమని పేర్కొన్నారు. వీరిలో 1.92 కోట్ల మంది తొలిసారిగా ఉద్యోగాల్లో చేరే యువత ఉంటారని అన్నారు. కొత్తగా కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా ఉద్యోగార్థులకు మరిన్ని ప్రయోజనాలు చేకూరతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ‘మెంటర్ టుగెదర్’ భాగస్వామ్యంతో మొదటి ఏడాదిలోనే 2 లక్షల మంది యువతకు వ్యక్తిగత కెరీర్ మార్గదర్శకత్వం అందించనున్నారు. ఇక ‘క్విక్కర్’ ఒప్పందం ద్వారా దేశవ్యాప్తంగా 1,200 నగరాల నుంచి రోజూ 1,200కు పైగా ఉద్యోగ ప్రకటనలను ఎన్సీఎస్ పోర్టల్‌లో అందుబాటులో ఉంచనున్నారు. ఇది గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల యువతకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

# రాష్ట్రంలో యూరియా కొరత లేదు... వైసీపీ విష ప్రచారం నమ్మొద్దు

మొదటి పేజి తరువాయి

పార్థసారథి తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా అవాస్తవమని, కేవలం రైతులను భయాందోళనలకు గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే వైసీపీ విష ప్రచారానికి తెరలేపిందని ఆయన మండిపడ్డారు. సోమవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును చూసి ఓర్వలేకే వైసీపీ ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు.

### యూరియా కొరత లేదు.. లెక్కలు ఇవిగో!

యూరియా విషయంలో వాస్తవాలను వక్రీకరించి, లేని కొరతను సృష్టిస్తున్నారని పార్థసారథి ఆరోపించారు. తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందుకు తగ్గట్టుగానే ఎరువుల సరఫరాలో పక్కా ప్రణాళికతో వ్యవహరిస్తోందని స్పష్టం చేశారు. “జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏటా సగటున 5 లక్షల టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందించారు. కానీ మేము ఈ ఖరీఫ్ సీజన్‌లో 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోకి తెచ్చాం. ఇప్పటికే ఆగస్టు నెలాఖరు నాటికి 5,69,712 టన్నులు, ఈ నెలలో 94,482 టన్నులు సరఫరా చేశాం. మరో 40 వేల మెట్రిక్ టన్నులు ఈ నెల 10వ తేదీలోగా రైతులకు చేరనుంది. వాస్తవాలు ఇలా ఉంటే, కొరత ఉందంటూ తప్పుడు కథనాలతో కృత్రిమ కొరతను సృష్టించడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనం” అని ఆయన గణాంకాలతో సహా వివరించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అవసరమైన ఎరువులన్నీ అందుబాటులో ఉన్నాయని భరోసా ఇచ్చారు.

### వ్యవసాయాన్ని నాశనం చేసింది మీరు కాదా?

గత ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం



చేశారని పార్థసారథి నిప్పులు చెరిగారు. “రైతు బాంధవులం అని చెప్పుకునే మీరు, ధాన్యం కొనుగోలు చేసి నెలల తరబడి డబ్బులు చెల్లించలేదు. మీరు ఎగ్గొట్టిన రూ.1,624 కోట్ల ధాన్యం బకాయిలను, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే చెల్లించింది. మీరు 42 లక్షల టన్నుల ధాన్యం కొంటే, మేము 68 లక్షల టన్నులు కొని, 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. ఇదే మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం” అని ఆయన పేర్కొన్నారు. మామిడి, పొగాకు, కోకో, ఉల్లి వంటి పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో జగన్ ప్రభుత్వం విఫలమైతే, తమ ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం చేసుకుని రైతులను ఆదుకుందని గుర్తుచేశారు. రాయలసీమ బిడ్డనని చెప్పుకునే జగన్, ఆ ప్రాంత రైతుల జీవనాధారమైన డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీని రద్దు చేసి వారిని నిండా ముంచారని విమర్శించారు.

### సాగునీటిపై చర్చకు సిద్ధమా?

సాగునీటి ప్రాజెక్టుల విషయంలోనూ వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని మంత్రి ఆరోపించారు. “పోలవరం ప్రాజెక్టును సర్వనాశనం చేసి, ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేని స్థితికి తీసుకొచ్చారు. కానీ చంద్రబాబు 2027 నాటికి పూర్తి చేసే లక్ష్యంతో పనిచేస్తున్నారు. మేము గతంలో నీటిపారుదల రంగానికి రూ.75 వేల కోట్లు ఖర్చు చేస్తే, మీరు కేవలం రూ.30 వేల కోట్లతో సరిపెట్టారు. కనీసం కాలువల మరమ్మతులు కూడా చేయలేదు. ఇప్పుడు మేం 2024-29 మధ్య సాగునీటి రంగానికి లక్షన్నర కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం” అని తెలిపారు. దమ్ముంటే వ్యవసాయం, సాగునీటి రంగాలపై చర్చకు రావాలని వైసీపీ నేతలకు ఆయన సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను అడ్డుకునేందుకే వైసీపీ తప్పుడు ప్రచారాలు, డ్రామాలకు తెరలేపిందని, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని పార్థసారథి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతు సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, మంత్రులందరికీ క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని ఆదేశించారని ఆయన తెలిపారు.

# రష్యాతో వ్యాపారం చేసే దేశాలపై టారిఫ్ విధించడం సరైన నిర్ణయమే





రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేసే భారత్ వంటి దేశాలపై ఆంక్షలు విధించడం సరైన చర్యేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ అన్నారు. ఇటీవల షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కలిసి వేదిక పంచుకోవడంపై ఓ ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌పై రష్యా జరిపిన అతిపెద్ద డ్రోన్ల దాడిపై జెలెన్‌స్కీ మండిపడ్డారు. రష్యాపై కఠిన ఆంక్షలను విధించాల్సిన సమయం అసన్నమైందని పశ్చిమ దేశాలకు పిలుపునిచ్చారు. “మనం పుతిన్?పై ఒత్తిడి తీసుకురావడం అవసరం. ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సరిగానే ఉన్నారని నేను అనుకుంటున్నా. కొన్ని దేశాలు ఇంకా రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్నాయి. ఇది అన్యాయం. రష్యా నుంచి ఏదీ కొనుగోలు చేయకూడదు. యుద్ధాన్ని పరిష్కరించాలంటే రష్యాతో అన్ని రకాల డీల్స్ ఆపేయాలి. ట్రంప్ ఒత్తిడి తెస్తారని నేను నమ్ముతున్నా. పుతిన్? వద్ద ఉన్న ఆయుధం ‘చమురు’. పుతిన్?ను ఆపాలంటే ఆ ఆయుధాన్ని తీసేయాలి. ప్రపంచ దేశాలు రష్యాపై ప్రకటనలు చేయకుండా ఆంక్షలు పెట్టాల్సిన అవసరం ఎంతో ఉంది. రష్యా దాడులు మాటలతో ఆగవు. ఆర్థికంగా, రాజకీయంగా ఒత్తిడి పెంచితేనే పుతిన్ వెనక్కి తగ్గుతారు” అని జెలెన్? స్కీ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, రష్యాపై రెండో దశ ఆంక్షలు విధించేందుకు ట్రంప్ సర్కార్ సిద్ధమవుతోంది. మాస్కోపై అదనపు టారిఫ్‌లు వేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ట్రంప్ పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై అమెరికాతో పాటు ఐరోపా సమాఖ్య దేశాలు ద్వితీయ సుంకాలు విధిస్తే మాస్కో ఆర్థిక వ్యవస్థ కూప్పకూలిపోతుందని అమెరికా ఆర్థికమంత్రిగా స్కాట్ బెసెంట్ చెప్పిన చేసిన కొద్ది గంటలకే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల కాలంలో ఉక్రెయిన్?తో యుద్ధాన్ని ముగించాలని భారత్? కూడా ప్రయత్నాలు చేస్తోంది. ప్రధాని మోదీ అటు పుతిన్, ఇటు జెలెన్‌స్కీతో చర్చలు జరపుతున్నారు. పుతిన్?తో భేటీకి ముందుకు కూడా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో ఫోన్?లో మాట్లాడారు. అప్పటి పరిస్థితులపై మోదీతో తన అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ వివాదాన్ని వీలైనంత త్వరగా, శాంతియుతంగా పరిష్కరించాలని పునరుద్ఘాటించారు. యుద్ధం ముగింపు విషయంలో సాధ్యమైన సహకారాన్ని అందించేందుకు, ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు భారత్ కట్టుబడి ఉందని మోదీ తెలిపారు. ఆ తర్వాత కీలక కీలక అంశాలపై వివరంగా చర్చించినట్లు జెలెన్‌స్కీ సైతం పేర్కొన్నారు. అయినా జెలెన్? స్కీ నుంచి భారత్‌పై ప్రతికూల ప్రకటన వెలువడటం గమనార్హం.

# సంపాదకీయం

## బసవన్న ముగ్ధభక్తి


బసవణ్ణ (1131%-%1167) లేదా బసవేశ్వరుడి గురించి ఇంకా పరిశోధనలూ అధ్యయనాలూ కొనసాగుతూనే ఉన్నాయి. ఈయన 12వ శతాబ్దానికి చెందిన వ్యక్తి. సామాజిక, ధార్మిక, సాహితీ రంగాల్లో బసవన్న తెచ్చిన విప్లవం అనూహ్యమైనది (నిజానికి బసవణ్ణ అనే అనాలి, ఎందుకంటే కన్నడలో 'అణ్ణ' అంటే జ్యేష్ఠ సోదరుడనీ 'అన్న' అంటే అన్నమనీ అర్థాలున్నాయి. అయితే తెలుగు పాఠకుల కోసం బసవన్న అనే మార్చి రాస్తున్నాను). ఈ శివాద్వైతి త్రికరణశుద్ధిగా నమ్మిందే చెప్పాడు, చేశాడు, బోధించాడు. ఇటువంటి వ్యక్తులు ఎంత అరుదంటే, గాంధీ గురించి ఐన్‌స్టీన్ అన్నట్టుగా, ఈయన కొన్ని శతాబ్దాల క్రితమే మన దేశంలోనే అదీనూ పొరుగు రాష్ట్రంలో పుట్టి, జీవించి ప్రపంచాన్ని గౌతమ బుద్ధుని తరువాత అంతగానూ ప్రభావితం చేసిన వ్యక్తి అంటే నమ్మడం కష్టం. బసవన్న చెప్పినవీ రాసినవీ వచనాలు. వచనం అంటే,  అని ఎ.కె. రామానుజన్ అనువాదం. తెలుగు పాఠకులకు వచనం అన్నమాటను వేరే అనువదించి చెప్పక్కర్లేదు, అయినా బసవన్న వచన సారళ్యత తెలియజేసేందుకు ఎ.కె. రామానుజన్ ప్రసక్తి తెచ్చాను. బసవన్న ఎన్ని వచనాలు రాశాడన్నదీ, ఇవాళ బసవన్న వచనాలని ప్రచారంలో ఉన్నవాటిల్లో ఏవి ప్రక్షిప్తాలన్న విషయమూ నేటికీ పరిశోధనాంశాలే. ఈ పరిచయంలో నేను పరిశోధనల వైపు పోను. బసవన్న వచనాలను చాలామంది అనువదించారు. తెలుగులోనూ ఇవి ఇంతకు ముందు లభ్యమే. చినవీరభద్రుడి అనువాదం సరళమైన ఆధునిక తెలుగు వాక్యాన్నే ఆధారం చేసుకున్నది. మూలంలో కనిపించే బసవన్న పొందిన ఆధ్యాత్మికానుభూతిని సామాజిక బాధ్యతనూ ఈ అనువాదకుడు తెలుగు పాఠకుల్లో కలిగించాడు. చినవీరభద్రుడిని తను రచనలు చేస్తున్న తొలినాళ్ళ నుంచీ నేను ఎరుగుదును. చినవీరభద్రుడు ఏ కవిలోనైనా ప్రతిభ ఉంటే కవి ప్రతిభావంతుడనే అంటాడు. చాలా మందిలో ప్రతిభతో పాటుగా వ్యుత్పత్తీ, అభ్యాసమూ కనిపిచడం కద్దు. త్రికరణ శుద్ధి ఉన్న నైతిక మనీషిని మాత్రమే చినవీరభద్రుడు "ఈయన కదా మానవుడంటే" అని అబ్బురపడతాడు, హారతి పడతాడు. చినవీరభద్రుడు బసవన్న వచనాలను అనువదించడంలో నాకు ఒక న్యాయం కనిపించింది. న్యాయం అంటే, %ఏా. జుశ్రీఅశీహ్. జీశీష్ట్రఅ్రావతీంవ% ని అనువాదం చెయ్యడంలో కనిపించే న్యాయం. న్యాయం అంటే, శ్రీశ్రీ మయకోవ్‌స్కీని అనువదించడం లాంటి న్యాయం. పరిణతజ్ఞానంతోనూ అనుకంపించే హృదయంతోనూ సమాజాన్నీ మనిషినీ ప్రేమించే కవి సామాజిక, నైతిక, ధార్మిక, సాహితీ దిగ్దంతిని "ఇతను కదా మానవుడు" అని ఆనందబాష్పాల మధ్య పెట్టిన కేక ఈ అనువాదం. చినవీరభద్రుడు అనువదించిన మూడువందల (299 ం 1 అధికవచనం) బసవన్న వచనాలు చినవీరభద్రుడు మనసు పెట్టి రాసిన ఏ కవితైనా బాగున్నట్టే, ఇవీ బాగున్నాయి. అది చెప్పడం కాదు, ఈ పరిచయం ముఖ్యోద్దేశం, ఈ పుస్తకానికి చినవీరభద్రుడు రాసిన ఏభై పేజీల ముందుమాట ముఖ్యం. పాఠకులీ ముందు మాటను ముందే చదివినా సరే, లేక, నా లాగ, బసవన్న వచనాలు చదివిన తరువాత చదివినా సరే, ఈ ముందుమాటలో ఉంది అసలు రహస్యం. "ఎడమ చేతిలో పాలగిన్నె/ కుడి చేతిలో బెత్తం పట్టుకొని" వస్తున్న బసవన్న చినవీరభద్రుడిని ఎలా ఆకట్టుకున్నదీ, మన దేశంలో వివిధ ధార్మికమథనాల అంతస్సూత్రం, ఏ ధర్మవీరుణ్ణైనా ఎలా అనుసరించాలో తెలిసీ తెలియని తనంతో తదనుయాయులు చేసే పనులూ, ధర్మసంస్థాపకుడి నిర్యాణానంతరం అనుయాయుల్లో కనిపించే చీలికలూ, ప్రజలు ఏ మతాన్నైనా ఎవరు చెప్పినా ఎందుకు నమ్మాలన్న చింతనా, దాదాపుగా అసలు మనిషికి ఏం కావాలన్న తొలి ప్రశ్న%-% ఇన్ని వివరాలూ ఈ ముందుమాటలో ఉన్నాయి. ఇంతే కాక, బసవన్న ఉపనయ కర్మను తిరస్కరించి, పుష్కరకాలం గురుకులంలో చదువుకొని అన్ని వేదవేదాంగాలూ అభ్యసించి లింగధారియై శివాద్వైతిగా ఏకేశ్వరోపాసన చేస్తూ జంగమదేవరలను కొలుస్తూ ప్రజల భాషలో ప్రజల కోసమై చెప్పిన వచనాల %శీతీఅస్త్రఅఅ ఖఅఃఅ జూతీశీజవఖుఅషవ% కూడా ముందుమాటలో ఉన్నాయి. చినవీరభద్రుడికి ఈ పుస్తకానికి ముందుమాట రాయడానికే ఎక్కువ టైమ్ పట్టిందా లేక బసవన్నను అనువదించడానికి ఎక్కువ టైమ్ పట్టిందా? ఏమో! ఇవి బసవన్న రాసిన (చెప్పిన) షట్%-%స్థల వచనాలు. బసవన్న భక్తి జ్ఞానభక్తి అనీ శాంతభక్తి అనీ కొందరనగా చినవీరభద్రుడు బసవన్నది ముగ్ధభక్తి అని నమ్ముతున్నాడు. బసవన్న కాలపు వీరశైవం నిమ్నకులస్థులకు శివదీక్షనిచ్చినా వారిని తమతో కలుపుకోలేదు. ఇక్కడ బసవన్న క్రాంతదర్శిగా కనిపిస్తూ అందరినీ కలుపుకున్నాడు. అందరూ ఒక్కటే అని నమ్మిన శివాద్వైతి నుంచి అందరూ ఏమాశిస్తారో అదే చేశాడు బసవన్న. కనుకనే ప్రజ పెద్ద ఎత్తున స్పందించీ బసవన్న అనుయాయులయ్యారు. శంకరుడూ, రామానుజుడూ తాత్త్వికంగా సత్యమొకటే అని ప్రతిపాదించినా, వ్యవహారంలోకి వచ్చినప్పటికి వారికి ఉన్న అడ్డంకులను బసవన్న తోసిరాజని నమ్మిన సత్యాన్నే ఏకేశ్వరోపాసననే ఉద్ఘాటిస్తూ అట్టడుగున ఉన్న అణగారిన ప్రజల పక్షం వహించి ని తొలిగా కనబర్చాడు. సహజంగానే బసవన్న ప్రభావం కొన్ని వర్గాలకు కంటగింపై అతని మీద ఫిర్యాదులు పుట్టాయి. అవి రాజు దాకా వెళ్ళినా, బసవన్న మారలేదు. చివరికి కూడల సంగమం చేరి బసవన్న అక్కడే శివైక్యం చెందాడు. భారత దేశంలో భక్తికవులు చూపిన వెలుగులో తమ తమ రాజకీయ, సామాజిక మేనిఫెస్టోలను కార్యాచరణలనూ రూపొందించుకున్న గాంధీ, అంబేడ్కర్ వంటి వారు సాధించిన విజయాలను వామపక్ష రాజకీయాలు సాధించలేకపోవడానికి కారణం, విప్లవ పక్షాలకు భక్తికవి లేకపోవడమే అని చినవీరభద్రుడు అంటున్నాడు.

# అక్షరాల చదువులు




అన్నమే కాదు, అక్షరమూ పరబ్రహ్మ స్వరూపమే! బొందిలో ప్రాణాన్ని నిలుపు కోవడానికి అన్నం ఎంత అవసరమోబీ ఆలోచనలను పదును పెట్టుకోవడానికి, పదును పెట్టుకున్న ఆలోచనలను పదికాలాల పాటు పదిలపరచుకోవడానికి అక్షరం అంతే అవసరం. 'అక్షరం బ్రహ్మ పరం స్వభావో అధ్యాత్మముచ్యతే/ భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః' అని 'భగవద్గీత' చెబుతోంది. అంటే, నాశనం లేని అక్షరమే పరబ్రహ్మం. అక్షర స్వభావమే, తన ఆత్మరూపమే అధ్యాత్మం అని అర్థం. అక్షరం జ్ఞానకళిక. ప్రపంచం సాధించిన నేటి పురోగతికి అక్షరమే ఆలంబన. అక్షరమే లేకుంటే, నేటికీ ప్రపంచం అజ్ఞాన తమస్సమాధిలోనే కూరుకుని ఉండేది. అనంత జ్ఞానయానానికి అక్షరం తొలి అడుగు మాత్రమే! కేవలం అక్షరాస్యత వల్లనే ఎవరూ జ్ఞానఖనులు కాలేరు. 'జీవితంలో విజయవంతం కావాలంటే అక్షరాస్యత, డిగ్రీలు మాత్రమే చాలవుబీ విద్య కావాలి' అన్నారు ప్రఖ్యాత హిందీ రచయిత మున్షీ ప్రేమ్‌చంద్. ఆయన మాట అక్షరసత్యం. మన దేశంలో పట్టభద్రుల సంఖ్య పెరుగు తున్నంతగా విద్యావంతుల సంఖ్య పెరగడం లేదు. అక్షరాస్యత సాధించడమే ఘనకార్యంగా ప్రచారం చేసుకునే దశ నుంచి మన ప్రభుత్వాలు ఎంత త్వరగా బయటపడితే దేశానికి అంత మంచిది. మన దేశంలోని బడిపిల్లల్లో అక్షరాస్యత కూడా అరకొరగానే ఉంటోంది. ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థుల్లో దాదాపు సగం మందికి ప్రాథమిక స్థాయి అంశాలపై కూడా అవగాహన లేదనిబీ చిన్న చిన్న లెక్కలు చేయడానికి, సరళమైన వాక్యాలు రాయడానికి కూడా వీరు సతమతమయ్యే స్థితిలోనే ఉన్నారని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ పరిశీలనలో తేలింది. నేటి బడిపిల్లలే రేపటి పట్టభద్రులు. నేటి పునాదులే ఇంత చక్కగా ఉంటే, ఈ పునాదుల పైనే వెలిసే రేపటి భవంతులు ఎంత దృఢంగా ఉంటాయో ఊహించుకోవాల్సిందే! మన చదువుల తీరుతెన్నులపై ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చిన ఆందోళన కాదిది. ఈ పరిస్థితి బ్రిటిష్ హయాంలోనూ ఉండేది. 'ఇంగిలీషుతో పాటుగా నిపుడు సంస్కృ/ తమ్మునకు గూడ డిగ్రీల తంపి వచ్చె/ నట్లు ప్యాసగు వారలయందెవండొ/ తక్క దక్కినవారు శుద్ధ జడమతులె' అని చెళ్లపిళ్లవారు అప్పట్లోనే వాపోయారు. బ్రిటిష్ పాలన ముగిసి, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా, మన అక్షరాస్యత డెబ్బయి ఐదు శాతానికి లోపే! అంటే, ఇంకా దాదాపు నాలుగో వంతు జనాభా అక్షరాస్య తకు దూరంగానే ఉంది. స్వాతంత్ర్యం వచ్చే నాటితో పోల్చుకుంటే దేశంలోని పట్టభద్రుల సంఖ్య దాదాపు నూటయాభై రెట్లు పెరిగింది. డిగ్రీల మీద డిగ్రీలు సంపాదించుకుంటున్న బహుపట్టభద్రుల్లో ఎంతమంది వివేకం కలిగిన విద్యావంతులో నిగ్గుతేల్చడం అంత సాధ్యమయ్యే పనికాదు. అయినా, ఎవరి డిగ్రీలు వారి వ్యక్తిగతాలు. వాటి గురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది. అక్షరాస్యత వలన విద్యబీ విద్య వలన వినయ వివేకాలు ఒనగూరుతాయనేది ఒక చిరకాల విశ్వాసం. విశ్వాసాలు విశ్వాసాలే! విశ్వాసాలన్నీ వాస్తవాలు కావాలనే నిబంధనేదీ లేదు. 'చదువది యెంతగల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా/ చదువు నిరర్థకమ్ము గుణసంయుతులెవ్వరు మెచ్చరెచ్చటన్/ బదునుగ మంచి కూర నలపాకము చేసిననైన నందు నిం/పొదవెడు నుప్పులేక రుచి బుట్టక నేర్చునటయ్య భాస్కరా!' అన్నాడు శతకకారుడు. ఎంత చదువు చదివినా, కాస్త రసజ్ఞత లేకుంటే ఆ చదువు నిరర్థకమే! గుణవంతులెవరూ అలాంటి చదువును మెచ్చరు అని మారవి వెంకయ్య కవిహృదయం. 'చదువని వాడజ్ఞుండగు/ చదివిన సదసద్వివేక చతురత గలుగున్/ చదువగ వలయును జనులకు/ చదివించెదనార్యులొద్ద చదువుము తండ్రీ!' అని పోతనా మాత్యుడు భాగవతంలో హిరణ్యకశిపుడి పాత్ర ద్వారా చెప్పారు. ప్రహ్లాదుడిని చండా మార్కుల గురుకులానికి పంపిస్తూ, ఎందుకు చదువుకోవాలో చెప్పాడు హిరణ్యకశిపుడు. మన పూర్వ కవులకు తెలిసిన చదువుల ప్రయోజనానికీ, నేటి జనాలకు తెలిసిన చదువుల ప్రయోజనానికీ నడుమ యోజనాల దూరం ఉంది. అక్షరాస్యత వలన డిగ్రీలుబీ డిగ్రీల వలన కొలువులు ఒనగూరుతాయనేదే నేటి విశ్వాసం.

# ప్రతిక్షణంలోను అంతులేని ప్రయాణం




ఈ నవల నాలుగు జీవితాల కథాంశం%ఔ%భిన్న దేశాలు, భిన్న భావాలు అయినప్పటికీ పరస్పరం గౌరవించుకునే స్వచ్ఛమైన స్వేచ్ఛ జీవితాల పయనం. ఎన్నో ప్రేమ కథలు లాగానే 'లండన్ టు అమరావతి' నవల కూడా ఎన్నో మధురానుభూతులను పంచుతూ తనలో తానుగా లీనమౌతూ చివరికి ప్రేమకు సాక్ష్యం, ఒక జ్ఞాపకం అంటూ ముందడుగుకు ఆఖరి మజిలీ...

### వృత్తి ఉత్సాహం పెంచే కథలు

శ్రీకాకుళం గ్రామంలో మొదలైన ఈ కథ లండన్‌లోని అబింగ్డన్ వీధుల్లో నుండి భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతి నగరంలో ముగుస్తుంది. లండన్‌లోని దృశ్యాలను, సంభాషణలను, బంధాల మధ్య సంబంధాలను, రెండు మతాల మధ్య అన్యోన్యమైన సంబంధం, గౌరవించుకునే సహృదయం, వివాహ బంధంలో ఆప్యాయతలు, ఒడిదుడుకులు, నలుగురితో కలివిడిగా కలిసే కూతురు, నమ్మిన సిద్ధాంతాల కోసం బతికే వ్యక్తులు, సజీవ స్నేహాలు, చలోక్తులు, చమత్కారాలు, ఓరచూపులు, ప్రకృతి వర్ణనలు, సంభాషణలు ఇవన్నీ కూడా ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయి. ప్రేమకి స్పందన తప్ప రూపం లేదన్నది కనబడుతుంది. కళ్లకు కట్టినట్లుగా ఆద్యంతం రమణీయంగా కొనసాగుతుంది..

మౌనమూ ధిక్కారమే!

కథానాయిక మెటిల్డా.. అద్భుత పాత్ర

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అనునిత్యం కళకళలాడుతూ ఆనంద కేరింతలతో మునిగితేలే అమ్మ ఒడి లాంటి విద్యాలయంలో జరిగే ఒక అందమైన స్నేహబంధంలో చిగురించిన లేలేత ప్రేమకథా మెటిల్డా, సుధీర్‌లది. నవలలోని నాయకి మెటిల్డా ఎంతో అందంగా, ఆకర్షణీయంగా, దూదిపింజల లాంటి సుతిమెత్తనైన శ్వేత వర్ణంతో, ఆరడుగుల ఎత్తుతో చూస్తుంటే చూడాలనిపించే రూప లావణ్యతో చూసినా తనివి తీరని కళ్ళతో, ఆమె రూపం తీర్చిదిద్దబడినట్లుగా రచయిత చాలా అద్భుతంగా నాయకి పాత్రని అభివర్ణించారు.

కన్న ఊర్లో చుట్టపు చూపులం

రాణి మెటిల్డా సుధీర్‌ని చూడగానే తన హృదయంలో కదిలే భావాలకు రూపాన్ని చేర్చుకొని తన మనసులో పదేపదే ఎగసిపడే కదలికలకు అతడి స్వరూపాన్ని తలుచుకునే సన్నివేశాలు, తనపై కలిగే భావన స్వచ్ఛమైన ప్రేమ అని తెలుసుకొని, అతని పట్ల అనురాగానికి గల కారణాలు వెతక సాగింది. అందులో సుధీర్ లోని ఔదార్యం, అనురాగాలు, ఇతరుల పట్ల గౌరవం, సామాజిక స్పృహ, నిత్య విశాల హృదయంతో కనిపించే అతని స్వరూపం ఇవే అతనిలో నచ్చిన సుగుణాలు అంటూ సుధీర్‌ని ఆరాధించే సన్నివేశాలు కలలు ఆశలై పయనించసాగాయి..

శూన్య పాత్ర

చరిత్రను, పీడనను తడిమిన నవల

తన స్నేహితులైన పద్మ, ముంతాజ్, సౌజన్య బాబు, సుధీర్ తో చాలా ఆప్యాయంగా, ఆనందంగా గడిపిన క్షణాలు, క్యాంటీన్ కబుర్లు, భారతీయ చారిత్రాత్మక అంశాలను చర్చించడంలోనూ, బ్రిటిష్ అరాచక పాలనలో జరిగిన అన్యాయాన్ని, ఉద్యమనేతల సిద్ధాంతాల ఉద్దేశాలను, చీరాల పేరాల ఉద్యమం గురించి, భారత స్వతంత్ర సంగ్రామంలో పోరాడిన వీరులు, వీర వనితల గాథల గురించి వినడానికి ఎంతో ఆసక్తి కనబరచడం, గన్నారెడ్డి, గోపాలకృష్ణయ్య గురించి ఇలా సామాజిక అంశాలను కూడా కేంద్రీకరించడం, సామాజిక అంశాల చుట్టూ ఈ నవలను తీసుకువెళ్లడం లోతైన భావాలు కలిగిన రచయిత సొంతం.

### ఆశలకు చీకట్లు అలుముకున్న కాలం

సుధీర్ యాక్సిడెంట్ విషయం ఫ్రెండ్స్ అయినటువంటి బాబు, పద్మాలను ఎంతగానో కలవరపరిచింది. కన్నీరు మున్నీరయ్యేలా గుండెలు పగిలేలా విలపించారు. దాంతోపాటు ఈ విషయం ఎలా చెప్పాలి అనే పరిస్థితి తలుచుకుని దుఃఖించే సంఘటన హృదయ విదారకంగా ఉంటుంది. ఎంతగానో కలవరపెడుతుంది. మెటిల్డా నడకలో, మాటలో, తడబాటులో, పరధ్యానంలో, ఆగని కన్నీటితో, నిద్రలేని రాత్రులు ఉండడంతో కళ్ళు చుట్టూ ఎర్రని వలయాలతో శోక సంద్రంలో మునిగిన వేదన మనకు కనబడుతుంది. సుధీర్ మరణ వార్త విన్న మెటిల్డా హృదయం వర్ణనాతీతం. ఆనందంతో గడిపే రోజుల్లో ఒక్కసారిగా ఆశలకు చీకట్లు అలముకున్నాయి%ఔ% జీవితంలో నిరాశతో కూడిన నిర్జీవం కప్పేసింది.

తండ్రే ప్రియుడి హంతకుడైతే..

పీజీ నాలుగో సెమిస్టర్ పూర్తి చేయడానికి తిరిగి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగంలో చేరడానికి తిరుగు ప్రయాణం 'లండన్ టు అమరావతి'. సుధీర్ చనిపోవడానికి గల కారణాలని తన రీసెర్చ్ ప్రాజెక్ట్ వర్క్ గా ఎంచుకున్న వైనం, దానికి సంబంధించినటువంటి అధ్యాపకుడు డాక్టర్. మధు బాబు సలహాతో, తన ప్రాణ స్నేహితురాలు అయినటువంటి పద్మ సహాయం, తోటి స్నేహితులతో సుధీర్ మరణంలో ఉన్నటువంటి రహస్యాలను ఛేదించడంలో పోలీసులు అందించిన సాయం, చివరికి తన తండ్రి సుధీర్ మరణానికి కారణమని తెలుసుకోవడం, తన తండ్రిని పోలీసులకి అప్పగించడం, చివరిగా తన ప్రాజెక్ట్‌ని డిపార్ట్‌మెంటులో అప్ప చెప్పడం ఇవన్నీ కూడా మన కళ్ళ ముందు కదులుతున్నట్లుగా చదివే ప్రతి పాఠకుడు కూడా అందులో లీనమవడానికి పాత్రలన్నీ సజీవ దృశ్యాలుగా కళ్ళముందు కదలాడుతాయి. చివరిగా తన తల్లితో కొన్ని క్షణాలను గడిపి తన స్నేహితురాలి పద్మ సహాయంతో నన్నారీలో చేరుతుంది.

### ప్రయాణ ప్రణయ కథా శిల్పం

ఎంతో వేదనతో భరించలేని భారంతో నిండిన మనసుకు ప్రశాంతత కావాలని గడిచిన జ్ఞాపకాలు ఓ స్వప్నంలా ఉండాలని, విరిగి నలిగిన మనుషుల మనసును ఆధ్యాత్మికతతో సరిచేయవచ్చు అన్నది రచయిత భావించి ఉండవచ్చు. మెటిల్డా "నన్నారీ" లో చేరుతుంది.రచయిత హృదయంలో నుండి జాలువారిన "ప్రయాణ ప్రణయ" కథైన ఈ నవల పాఠకులకు ఓ చక్కటి సామాజిక స్పృహతో పాటు ప్రేమలోని భిన్న పార్శ్వాలు చూపించడంలోనూ రచయిత హృదయం తెలుస్తుంది. చదివిన ప్రతి పాఠకులకు ఈ నవల నచ్చుతుంది.

# వృత్తి ఉత్సాహం పెంచే కథలు

తెలుగు కథా ప్రక్రియలో జరిగినన్ని ప్రయోగాలు మరే ప్రక్రియలో జరగలేదు అనడంలో అతిశయం లేదు, అందులో భాగంగా వెలువడిందే 'రాయలసీమ ఉపాధ్యాయ కథలు' కథా సంకలనం వృత్తులన్నిటికీ ఆదర్శవంతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి, అటువంటి ఉత్తమోత్తమమైన ఉపాధ్యాయ వృత్తి కథా వస్తువుగా వెలువరించిన 42 కథలను ఉపాధ్యాయ వృత్తిదారులే రాయడం విశేషం. కనుక వీటిని స్వానుభవ కథలుగా లెక్కించవచ్చు.


మౌనమూ ధిక్కారమే!

ఒకే ప్రాంతం ఒకే వస్తువు ఒకటే వృత్తి గల రచయితలు ఇలా మూడు ప్రత్యేకతలు కలబోసుకున్న ఈ సంకలనం అందించిన ఉపాధ్యాయ రచయిత డాక్టర్ ఎం. హరి కిషన్ కృషి అభినందనీయం, ఇంతమంది రచయితల నుంచి కథలు సేకరించి ఒకే వివేదిక మీద ఉంచటం ఒక సాహస క్రతువే....!! డా. హరికిషన్ ఇటువంటి సాహసాలు చేయడంలో మంచి నేర్పరి, తన జన్మభూమి రాయలసీమపై గల మమకారం కొద్దీ గతంలో ఇదే తీరున ఒకే వస్తు పరమైన కథ సంకలనాలు అందించిన అక్షర కృషీవలుడు ఆయన రాయలసీమ హాస్య కథలు, కరువు కథలు, ప్రేమ కథలు, వ్యంగ్య కథలు, రచయిత్రుల కథలు, అనే విభాగాలుగా వీరి కథా కృషి కొనసాగింది.

### ప్రతిక్షణంలోను అంతులేని ప్రయాణం

### తాను వెలిగించిన దీపాలు

మొదటి తరానికి చెందిన మధురాంతకం రాజారాం "తాను వెలిగించిన దీపాలు" కథ నుంచి మొదలైన ఈ కథావళి "తాతారావు అలియాస్ రజనీకాంత్" అనే కథతో ముగుస్తుంది. 15 సంవత్సరాల పాటు రంగసముద్రం పాఠశాలలో తెలుగు పండితునిగా హెడ్మాస్టర్‌గా పనిచేసిన కృష్ణ శర్మ ఉద్యోగ విరమణ అనంతరం తన జీవితంలో విడదీయలేని అనుబంధం ఏర్పడ్డ పాఠశాలకు సంబంధించిన తలపులతో సంతృప్తిగా జీవనం గడుపుతూ చాన్నాళ్లకు తన జీవితానికి మాతృకయిన రంగసముద్రం పాఠశాలను ప్రత్యక్షంగా చూడాలనే ఆపేక్షతో అక్కడకు చేరిన మాస్టారుకు, అక్కడి హెడ్మాస్టర్ నరహరి రావు తీరు తన ఆశను నీరు కార్చివేసింది. కానీ గతకాలపు తన తరగతి గదులను, పరిసరాలను, గురువులను, ప్రత్యక్షంగా చూసి.. భౌతికంగా గదుల రూపంలో అభివృద్ధి చెందిన, ఆ పరిసరాలను చూసి ఆనందించాలా? మానసిక ఆత్మీయతలు మనిషితనాలు కోల్పోయిన అక్కడి గురువుల సంఖ్యను చూసి బాధపడాలో అర్థం కాక తీవ్ర నిరాశతో ఇంటి ముఖం పట్టిన శర్మలో ఉపాధ్యాయ వృత్తి పట్ల




అంతవరకు గల గౌరవభావం సన్నగిల్లింది.

కన్న ఊర్లో చుట్టపు చూపులం

గురువుల విలువ తెలిసేట్టు

రైలు ప్రయాణంలో తాను రైలు టికెట్ పోగొట్టుకోవడం, టికెట్ లేని కారణంగా టికెట్ కలెక్టర్ కోపానికి గురై తెల్లవారుజాము వేళ అడవి ప్రదేశంలోని తుమ్మల కోన రైల్వే స్టేషన్‌లో బలవంతంగా దింపివేయబడ్డ శర్మని అక్కడి స్టేషన్ మాస్టర్ గోపాలం క్షణకాలం తర్వాత గుర్తుపట్టి తన ఆత్మీయ గురువుగా ఆదరించి నివాసానికి తీసుకెళ్లి ఆత్మీయత నిండిన అభిమానాన్ని అందిస్తాడు, విద్యార్థి దశలో చెడు అలవాట్లకు చేరువవుతున్న గోపాలాన్ని దండించి ప్రయోజకుడిని చేసిన విషయం స్టేషన్ మాస్టారు గోపాలం జ్ఞాపకాల ద్వారా విన్న శర్మలో ఉపాధ్యాయ వృత్తికున్న గౌరవభావం తిరిగి రావడం ఇల్లు చేరిన తన మనవరాలిని సైతం భావి విద్యాజ్యోతిలు వెలిగించే ఉద్యమకారిణి కమ్మని సలహా ఇవ్వడంతో "తాను వెలిగించిన దీపాలు" కథ ముగుస్తుంది, 1958 సంవత్సర కాలానికి చెందిన ఈ కథ నేటికీ నవ్య నూతనమే మారుతున్న కాలాలను బట్టి విద్యాలయాల భౌతిక రూపాలు బోధనా విధానాల్లో మార్పులు వచ్చిన మహోన్నతమైన గురువుల విలువ ఎప్పటికీ పదిలో అనే గొప్ప భావం ఆవిష్కరించబడింది దీనిలో.

### శూన్య పాత్ర

### రెండు రూపాయలు

మాతృభాష నేర్చుకోవడానికి నేటితరం విద్యార్థులు పడుతున్న పాట్లను ఉత్కంఠ భరితంగా ఆవిష్కరించిన ఎంచక్కని కథ "రెండు రూపాయలు", విద్యా వ్యవస్థలో లోపాల వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించిన "రేపటి చరిత్ర" ఆధునిక విద్యా రంగంలో ఆవిర్భవించిన ప్రైవేటు విద్యాలయాలు అందులోని ఉపాధ్యాయుల స్థితిగతులు చూపించిన "హాయి హాయి ఆపదలు గాయి" కథ, మానసిక ఒత్తిడికి చిరునామాలుగా మారిన ప్రైవేటు విద్యాలయాల వైనం ఆవిష్కరించిన కథ "బోగన్ విలియ" ఇదే కోవకు చెందిన "పాఠం తప్పిపోయింది" కథ, నేటి కాలం చదువు గెలవడమే నేర్పుతుంది కాని మానవ విలువలు నేర్పడం లేదని ఆవేదన నిండిన క్విజ్ మాష్టారు కథ, ఇలా ప్రస్తుత విద్యా వ్యవస్థలో అన్ని మూలాలను స్పృశిస్తూ అల్లిన... అన్ని కాలాల ప్రాంతాల తరగతులకు చెందిన కథలను మనం ఇందులో గమనించవచ్చు. అత్యంత కీలకమైన విద్యారంగ వస్తువుగా తీసుకొని తీర్చిదిద్దిన కథలన్నీ ఒకే చోట చదువుకునే తృప్తిని ఆనందాన్ని అనుభవించడమే కాదు మంచి అనుభూతి పొందుతాం కొన్ని కథలైతే నిత్యం మనలను వెంటాడుతూనే ఉంటాయి విద్యా వ్యవస్థకు చెందిన ప్రతి ఒక్కరు ఒక్కసారైనా విధిగా చదవదగ్గ నేటికాలపు ఉత్తమ కథా సంకలనాల్లో ఒకటి ఇది.

## కాకరపల్లి సచివాలయం తనిఖీ చేసిన ఎంపీడీవో.....




అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కాకరపల్లి సచివాలయం ఎంపీడీవో వెంకట నారాయణ శనివారం తనిఖీ చేశారు. కోటనందూరు మండల పరిధిలో గల వివిధ పంచాయతీలలో ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కౌశలము సర్వే, మనమిత్రవి709 సర్వీసులు వాట్సప్ గవర్నర్స్ సర్వీసులలో భాగంగా సోమవారం కాకరాపల్లి గ్రామపంచాయతీ తనిఖీ చేయడమైనది సచివాల రికార్డులు పరిశీలించడం అయినది. పంచాయతీ కార్యదర్శి మరియు సచివాల సిబ్బందికి సూచనలు జారీ చేయడం అయినది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఫిజియోథెరపీ సేవలు.....



అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తునిమండలం తునిభవిత కేంద్రంలో చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం సోమవారం జరిగినది. ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సోమేశ్వరరావు 12మంది చిన్నారులకు అవసరమగు పలు రకాలు వ్యాయామాలు చిన్నారుల చేత చేయించారు. కేంద్రం లోనేర్చుకునే విద్యను ఇంటి వద్ద చేయటం వలన అంగవైకల్యం తగ్గించవచ్చా అన్నారు. చిన్నారుల తల్లిదండ్రులను ఇంటివద్ద చేయు వ్యాయామాలు పౌష్టికాహారా లపై అడిగి తెలుసుకున్నారు . మండలంలో మిగిలినవారు ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి రాంబాబు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు కార్యక్రమం



అక్షర విజేత జీలుగుమిల్లి: ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామంలో మాజి సీఎం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నదాతపోరు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ చందా ప్రసాద్ ఆధ్వర్యంలో ముందుగా ఈ కార్యక్రమం నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులు గురించి తెలియజేశారు.... ట యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులు వెంటనే పంపిణీ చేయాలి ఈ బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలి ఏరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి పంటలు గిట్టుబాటు ధర కల్పించాలి ఉచిత పంటల భీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింప చేయాలి వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలి వారి డిమాండ్స్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ చంద ప్రసాద్ ,స్టేట్ సమాచార హక్కు చట్టం కార్యదర్శి తగరం రాంబాబు గ్రామ ప్రెసిడెంట్ బోడిక భోగేశ్వర రావు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఉప్పల రాంపండు , వైస్ ప్రెసిడెంట్ దొడ్డకుల జగదీష్, మరియు మండల నాయకులు బొంతు వెంకటరావు, ఆకుల రవి, గుర్రాల సుధాకర్, కట్టురి కృష్ణ, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ ధరతోయూరియా పంపిణీ



అక్షరవిజేత ,రామకుప్పం: మండలం పరిధిలోని ఉన్సీగానిపల్లి గ్రామంలో సోమవారం డిప్యూటీ తాసిల్దార్ బాలాజీ రైతులకు సబ్సిడీ ధరతో ఆధ్వర్యంలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు తాసిల్దార్ కొలేష్ యూరియా పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు, రైతులకు పగడ్బందీగా యూరియా పక్కదోవ పట్టకుండా పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ మాజీ సర్పంచ్ ఆర్కే రామ్మూర్తి ,దేశం పార్టీ నేతలు శంకర్, మహేష్ నాయుడు, షణ్ముగం, బీరప్ప ,మురుగేష్, లోకేష్ ,నవీన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం నిర్వహించిన తెదేపా నేతలు



అక్షరవిజేత ,రామకుప్పం: మండల పరిధిలోని బల్ల పంచాయితీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పంచాయితీ పరిధిలో వివిధ పాఠశాలల్లోవిధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులు విధి నిర్వహణలో వారు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు ఉపాధ్యాయులను సాలువుతో సత్కరించి పూలమాలతో సన్మానించి వారు చేస్తున్న సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి, మునస్వామి, సాగునీటి సంఘ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ రామమూర్తి, ఎంపీపీ గుర్రప్ప, వైస్ ఎంపీపీ వెంకట్రామగౌడు, క్లస్టర్ ఇంచార్జ్ నాగభూషణం,తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక తనిఖీలలో ఆండ్ర పోలీస్ స్టేషన్ ను సందర్శించిన

డి ఎస్ పి భవ్య రెడ్డి

స్టేషన్ రికార్డులు పరిశీలన

వివిధ నేరాల్లో పట్టుబడిన వాహనాలు తనిఖీలు

ప్రతి గ్రామంలో చిల్లంగి, నేరాలపై అవగాహన సదస్సులు





అక్షర విజేత మెంటాడ: ఆండ్ర పోలీస్ స్టేషన్ ను సోమవారం డి ఎస్ పి భవ్య రెడ్డి వార్షిక తనిఖీలలో భాగంగా ఆండ్ర పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్శన క్రమంలో స్టేషన్లో ఉన్న రికార్డులను, స్టేషన్లో వివిధ నేరాలపై పట్టుబడిన వాహనాలను తనిఖీ చేశారు, అలాగే స్టేషన్లో నమోదైన కేసు వివరాలను మరియు సిడి ఫైల్స్ ను పరిశీలించారు, మండలంలో ప్రతి గ్రామం యొక్క పరిస్థితులు పరిశీలిస్తూ గ్రామాల్లో చిల్లంగి మరియు నేరాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి భవ్య రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, రోడ్ సేఫ్టీ, 1930 ఆవశ్యకతను గురించి వివరించారు. గ్రామాల్లో గంజాయి నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గంజాయి, మద్యం తదితర డ్రగ్స్ వినియోగం, బెట్టింగ్ తదితర చెడు వ్యసనాలతో యువత కూరుకుపోయి వాటి నుండి బయట పడలేక ఆత్మహత్య కు పాల్పడుతున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ జివి రమణ, ఆండ్ర సబ్ ఇన్స్పెక్టర్ కె. సీతారాం, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన నిర్మాణానికి తక్షణమే నిధులు కేటాయించాలి

### అంబేద్కర్ భవన నిర్మాణం మరియు దళిత బహుజన జేఏసీ డిమాండ్

అక్షర విజేత ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణంలో అంబేద్కర్ భవన నిర్మాణ మరియు దళిత బహుజన జెఎసి. ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి తదనంతరం తాహసిల్దార్ కార్యాలయం వరకు 100 మందితో ర్యాలీగా వచ్చి తాసిల్దార్ శేషఫని, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి లకు రిప్రజెంటేషన్ సమర్పించి బాబాసాహెబ్ అంబేద్కర్ భవన నిర్మాణానికి మూడు కోట్ల నిధులు ఏర్పాటు చేయించాలని డిమాండ్





చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ జేఏసీ గౌరవాధ్యక్షుడు రామతీర్థం అమ్రేష్, చైర్మన్ గద్దం నాగేంద్ర లు మాట్లాడుతూ అంబేద్కర్ భవన నిర్మాణానికి ఎద్దుల మార్కెట్ సమీపన సర్వే నంబర్ 251/1 లో 0.46 సెంట్లు, 251/3 లో 1.14 ఎకరములు మొత్తం 1.60 ఎకరములు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి నేటికి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా నిర్మాణం పనులు జరగకపోవడం మాత్రం శోచనీయంగా ఉందన్నారు, ఎమ్మిగనూరు ప్రాంతంలో వేలాది సంఖ్యలో ఎస్సీ ప్రజల వివిధ సాంఘిక కార్యక్రమాల కోసం కమ్యూనిటీ హాల్ అవసరం అన్నారు, తక్షణమే తహసిల్దార్ మరియు కమిషనర్ భవన నిర్మాణానికి బాధ్యత తీసుకొని భవన నిర్మాణ ప్రాజెక్టు స్థితిని సమీక్షించి, సవివరమైన నివేదికను సిద్ధం చేసి, పరిష్కారాలను గుర్తించి, సవరించిన ప్రాజెక్టు ప్రణాలికను అభివృద్ధి చేసి, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి, బడ్జెట్ కేటాయించే విధంగా బాధ్యత తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో హైకోర్టు సుప్రీంకోర్టు వరకు అయినా లీగల్ గా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి సుమల చార్లెస్, జేఏసీ కన్వీనర్ నరసప్ప, సోషల్ మీడియా కన్వీనర్ ప్రసన్న, కార్యదర్శి సిద్దరాముడు, బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు గుద్దిపి సామెల్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామలింగడు, తాలూకా ఇన్చార్జి బంగారప్ప, సిపిఐ ఎంఎల్ నాయకులు ఏసేపు, అనీఫ్ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు కదిరికోట బతుకమ్మ , గోవిందమ్మ ఎమ్మార్పీఎస్ నాయకులు భాస్కర్, భీమన్న బిఎస్ఎస్ నాయకులు మల్లేష్, మునేప్ప, మల్లప్ప, యోబు, లాజర్, దేవదాస్, చిన్న నాగేష్, నడిపి నాగేష్, మల్లయోధుల నాయకులు లక్ష్మన్న, రంగస్వామి, బజారి, మరియు వివిధ దళిత ప్రజా సంఘ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలి

### యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు

### టూరిజం కంటే వ్యవసాయ రంగం గొప్పదని ముఖ్యమంత్రి గుర్తించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్

అక్షర విజేత తాడేపల్లి : రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) సిపిఐ పిలుపులో భాగంగా సోమవారం తాడేపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులకు యూరియాని సకాలంలో అందించాలని కోరుతూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎరువుల కొరతకు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎరువులు కొరత ఎక్కువై



రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎరువుల కొరత లేదని చెప్పడం సరైంది కాదని రైతుల వద్దకు వచ్చి యూరియా కొరత ఉందో లేదో చూడాలని అన్నారు.ప్రభుత్వం ప్రతినిధి బృందాన్ని ఆయా జిల్లాలకు పంపించి సమస్య ఉందో లేదో తెలుసుకోవాలని అన్నారు.రైతు లేనిదే రాజ్యం లేదని ఎన్నికలముందు కూటమి ప్రభుత్వం చెప్పిందని కానీ ఆచరణలో విత్తనాలు కల్తీ, ఎరువుల కల్తీ,దళారుల చేతుల మోసపోవటం వంటివి జరుగుతున్నాయని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రైతులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యూరియా ధరలు పెంచి బ్లాక్ లోఅమ్ముకుంటూ ఇతర ఎరువులు తీసుకుంటేనే యూరియా ఇస్తామని దుర్మార్గ పద్ధతులలో అనేక రకాల సొసైటీలు వ్యహరిస్తున్నాయనిమండిపడ్డారు.టూరిజం కంటే వ్యవసాయ రంగం గొప్పదనిముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుర్తించాలని అన్నారు.రైతు కన్నీరు పెట్టడం మంచిది కాదని అన్నారు.రాయలసీమలో ఉల్లి రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నాయని వెంటనే ఉల్లి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొరతను తీర్చాలని అలాగే ఉల్లి రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో




రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను స్తంభింప చేస్తామని పర్యటనలను అడ్డుకుంటామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియాను ఎరువులను అందించడంలో విఫలం చెందాయని అన్నారు. తక్షణమే రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు ముసునూరు సుహాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల కొరత తీవ్రంగా ఉందని దళారులు బ్లాక్ మార్కెట్లో ఎరువులను అమ్ముకుంటున్నారని విమర్శించారు.తక్షణమే రైతులకు ఎరువులను అందించిఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లాడుతూ రైతులకు ఎరువులను సకాలంలో అందించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. రైతునుకాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని రైతే దేశానికి వెన్నుముఖ అని అన్నారు. అనంతరం తాడేపల్లి తహసిల్దార్ డి.సీతారామయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మంగళగిరి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు గుంటక సాంబిరెడ్డి,రైతు నాయకులు పెద్దిశెట్టి వీరాస్వామి, సిపిఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సీనియర్ నాయకులు మానికొండ డాంగే, శ్యామ్,బాషా,అలీ, రాజు,దొంత,కోటేశ్వరరావు,ప్రసాద్,చిన్న, కూరపాటి సింగయ్య, మన్నవ హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో యూరియా అందించాలి

### యూరియా మాఫియాను అరికట్టాలి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వడ్డమాను విరశేఖర్ డిమాండ్

అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం బద్వేలు మండల సమితి ఆధ్వర్యంలో బద్వేలు మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వడ్డమాను వీరశేఖర్ పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత తీర్చాలని, ఎరువుల కేటాయింపులో రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అధిక ధరలకు విక్రయించే డీలర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎరువుల కొరత పర్యావసానం యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు గతేడాది ఇదే సీజన్లో ఎటువంటి యూరియా కొరత సమస్య రాలేదు. ఈ సంవత్సరం మాత్రమే యూరియా సమస్య తీవ్రంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం యూరియా నిలవలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ రైతులకు అందంటం లేదు. కేంద్ర నుంచి వచ్చిన యూరియాను 80 శాతం ప్రైవేట్ ఫెర్టిలైజర్ షాపులకు తరలిస్తున్నారు. 20శాతం మాత్రమే రైతు సేవా కేంద్రాలకు మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు సరఫరా చేస్తున్నారు. ఈ యూరియాను



కూడా స్థానిక కూటమి నాయకులు అవసరానికి మించి తీసుకుపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం కారణంగా ప్రవేట్ ఫెర్టిలైజర్ షాప్ల వారు ఒక బస్తా యూరియా (45 కేజీలు) రూ? 266కు అమ్మాలసి ఉండగా బ్లాక్ మార్కెట్లో రూ? 300 నుంచి 400 వరకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. పైగా యూరియా కావాలంటే అవసరంలేని ఎరువులను కొనుగోలు చేయాలని రైతులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. సమీక్షలకు మాత్రమే పరిమితమవుతున్నది. వరి పంటకు కనీసం ఖరీఫ్ సీజన్లో ఎకరానికి రెండు బస్తాలు యూరియా అవసరం ఉంటుంది. కానీ ఒక బస్తా కూడా అందలేదు. పైగా ఈ సంవత్సరం సాగు విస్తరణ తగ్గింది. రాయలసీమ ప్రాంతాల్లో వేరుశనగ సుమారు 13 లక్షల ఎకరాల సాగు కావలసి ఉండగా కేవలం 4.24 ఎకరాల్లో మాత్రం సాగైంది. కేసీ కెనాల్, మైలవరం ఆయకట్టు, పెన్నా, చిత్రావతి, పాపాగ్ని, కుందు, సగిలేరు పరివాహక ప్రాంతాలు వరి




సాగు చేసే ప్రాంతాలు. రైతులు యూరియా కోసం రైతు సేవ కేంద్రాల వద్దకు పోతే ఒక ఆధార్ కార్డుకు ఒక యూరియా బస్తా మాత్రమే రైతులు వాపోతున్నారు, పోనీ డీలర్ల వద్ద యూరియా కొందామంటే యూరియాతోపాటు ఇతర ఎరువులు కొనాలన్న షరతు, అధిక ధర పెట్టాల్సి వస్తోంది. కావున యూరియా కొరత తీర్చాలని, ఎరువుల కేటాయింపులో రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అధిక ధరలకు విక్రయించే డీలర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు ధర్నా అనంతరం తాసిల్దార్ ఉదయభాస్కర్ రాజు కు మెమొరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ బద్వేలు రూరల్ కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానుయేలు పట్టణ సహాయ కార్యదర్శి పొంగూరి నాగరాజు సిపిఐ బద్వేల్ మండల నాయకులు సుబ్బారెడ్డి సుధాకర్ బ్రహ్మయ్య ప్రసాద్ వీరయ్య హరి అభిరామ్ మరియు రైతులు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు కుడి చేయి కోల్పోయిన బాధితుడు రెండు సంవత్సరాలుగా పెన్షన్ కోసం ఎదురుచూపు

### ఎంఆర్పిఎస్ నేతలతో బాధ్యతలు ఆవేదన

### కడ ఆఫీసర్ వికాస్ మర్మత్ కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

అక్షరవిజేత, రామకుప్పం: మండల పరిధిలోని బంధార్లపల్లి పంచాయతీ గడ్డురు గ్రామంలో మూడు సంవత్సరాలకు ముందు ప్రమాదవశాత్తు అతని కుడి చేయి పూర్తిగా కట్ కావడంతో అతని జీవన ఉపాధిని కోల్పోయాడు తన కుటుంబాన్ని పోషించలేని దీనస్థితిలో ఉండడంవల్ల అతను పెన్షన్ కొరకు వికలాంగుల సదం సర్టిఫికెట్ లో 90% వికలాంగుడు హనుమంతు ని గుర్తించారు. కానీ రెండు సంవత్సరాల నుండి ఎన్నిసార్లు అతను పెన్షన్ కు అప్లై చేసుకున్న అధికారుల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకపోయింది. ఆ విషయంపై ఎమ్మార్పీఎస్ నాయకులు కుప్పం కడ ఆఫీసర్ వికాస్ మర్మత్ ఐఏఎస్ ని కలిసి నియోజకవర్గం స్థాయిలో పింఛన్లు, స్మశాన వాటికలు, భూ సమస్యలు, దారి సమస్యలు మా దళిత ఎస్సి, ఎస్టి కులాలకు పలు సమస్యల పైన చెప్పుకోవడానికిజస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసుల మేరకు పౌరహక్కుల దినోత్సవం మరియు ఎస్సీ/ఎస్టీ మానిటరింగ్ సమావేశాల నిర్వహణపై దళిత సామాజిక వర్గ అభివృద్ధి, అస్పృశ్యత మరియు అంటరానితన నిర్మూలనలో భాగంగా ప్రతి నెల 30వ తేదీన తాసిల్దార్ అధ్యక్షతన జరగవలసిన జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసుల మేరకు పౌరహక్కుల దినోత్సవం, అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించవలసిన ఎస్సీ/ఎస్టీ మానిటరింగ్ సమావేశాలు ఇప్పటివరకు క్రమంగా జరుగుటలేదు.ఈ సమావేశాలు జరగకపోవడం వలనదళిత వర్గానికి సంబంధించిన అభివృద్ధి




కార్యక్రమాలుఅడ్డంకులు దళిత సామాజిక వర్గంపై వివక్ష చూపబడుతున్నట్లు అనిపిస్తుంది. కావున, ఈ నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకొని, పున్నయ్య కమిషన్ సిఫారసుల ప్రకారం పౌరహక్కుల దినోత్సవాన్ని ప్రతీ నెల నిర్వహించబడేలా ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎస్సీ/ఎస్టీ మానిటరింగ్ సమావేశాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయవలసిందిగామరియు దళిత సామాజిక వర్గానికి చట్టాలపై అవగాహన కలిగించే సదస్సులు నిర్వహించేలా నాలుగు మండలాల అది , కారులకు తెలియజేయవలసిందిగా మీ దృష్టికి తెలియజేస్తున్నాము ఈ విషయం పైన ఆయన మాట్లాడుతూ జి హనుమంతుకు పెన్షన్ అందేలా చేస్తానని అదేవిధంగా పౌర హక్కుల దినోత్సవం మరియు ఎస్సీ ఎస్టీ మానిటర్ మీటింగ్ జరిగేలా తక్షణమే సంబంధిత అధికారులకు నోటీసు జారీ చేయమని అధికారులకు తెలిపారు కలిసిన వారిలో కుప్పం మండల అధ్యక్షుడు రాజేష్ మాదిగ చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఎంపీ.ప్రకాష్ మాదిగ కుప్పం ఎం ఎస్ పి నియోజకవర్గ కో ఇన్చార్జ్ పి వెంకటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్.రాఘవేంద్ర మాదిగ, రామకుప్పం మండల ఇంచార్జ్ గోవిందప్ప మాదిగ, రామకుప్పం ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు పిడిఆర్ జయప్పమాదిగ ,మండల ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడు ఎన్ పలని మాదిగ రాము మాదిగ తదితరులు పాల్గొన్నారు

## నేడు(మంగళవారం) పెద్దాపురం ఆర్ డి ఓ ఆఫీస్ వద్ద జరుగు అన్నదాతపోరుకార్యక్రమము విజయవంతం చేయండి...

**పోస్టల్ ఆవిష్కరణ.**



అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం రైతులకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి పార్టీ జరప తలపెట్టిన అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా పెద్దాపురం ఆర్డీవో కార్యాలయం వద్ద మాజీ మంత్రి కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షులు దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో జరిగే అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోటనందూరు మండల వైసీపీ కన్వీనర్ చింతకాయల చిన్నబాబు, ఎంపీపీ లగుడు శ్రీనివాసు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాకినాడ జిల్లా, కోటనందూరు లో వైసీపీ కార్యకర్తల సమావేశం మండల కన్వీనర్ చింతకాయల చిన్నబాబు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా రైతు పోరు పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరము మీడియాతో మాట్లాడుతూ రైతులు యూరియా లేక అల్లాడిపోతున్నారని, మండలంలో 10వేల ఎకరాలు వరి 6 వేల ఎకరాలు ఉద్యానవన సాగు సాగవుతుందని, మండలంలో రైతులకు అరకొర యురియా ఇస్తే ఎలా సరిపోతుందని ప్రశ్నించారు. అలాంటి రైతులు బాధపడితే మనకు మంచిది కాదని తెలియజేశారు. యూరియా పక్కదారి పట్టకుండా పాసు పుస్తకాలు ద్వారా పంపిణీ చేస్తే నిజమైన రైతులకు అందుతుందని తెలియజేస్తూ రేపు పెద్దాపురంలో జరిగే అన్నదాత పోరు కార్యక్రమం జయప్రదం చేయడానికి మండలంలోని పెద్ద ఎత్తున రైతులు, కార్యకర్తలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొరుప్రోలు రమణమ్మ కృష్ణ, బొంగు ఉమారావు, కోటనందూరు సర్పంచ్ గరిసింగు శివలక్ష్మి దొరబాబు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు లంక ప్రసాద్, కోపరేటివ్ మాజీ చైర్మన్ గొర్లి రామచంద్రరావు, వేముల రాజబాబు, దొడ్డి బాబ్జి సుర్ల రాజు వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25 అడుగుల వినాయకుని అనుపు మహోత్సవం



అక్షర విజేత మాదవదార: ఇరవైఐదు అడుగుల భారీ గణనాథుని అనుపు మహోత్సవాన్ని కళింగనగర్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు,అలాగే స్వామి వారికి సమర్పించిన నూట ఒక్క కేజీల భారీ లడ్డూను భక్తులకు పంచిపెట్టారు,ఈ లడ్డూను అసోసియేషన్ సభ్యుడు ప్రతాపు వినాయకుని కి భక్తితొ సమర్పించారు,సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభమైన ఈ అనుపు మహోత్సవం విశాఖ బీచ్ కు చేరుకుని నిమజ్జనం చేసారు, కార్యక్రమంలో కళింగనగర్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దుర్గా, సెక్రటరీ బొత్సా సాయి,పేడాడ సాయి కిరణ్,ప్రతాప్ ఇంకా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కూనేటిగెడ్డకు శాశ్వత పరిష్కారం

**మంత్రి సంధ్యారాణి హామీ**

**అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశం**

**బొత్స వ్యాఖ్యలు అనుచితమని వ్యాఖ్య**






అక్షర విజేత మెంటాడ:మండలంలోని కూనేటిగెడ్డవల్ల రైతులకు ఎదురవుతున్న ఇబ్బందుల శాశ్వత పరిష్కారానికి మంత్రి గుమ్మడి సంధ్యారాణి హామీ ఇచ్చారు. ఈమేరకు అంచనాలు రూపొందించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. కూనేటిగెడ్డకు ఇటీవల భారీ వర్షాలకు గండిపడి పంటపొలాలు నీటమునిగిన నేపథ్యంలో సోమవారం ఆమె గండిపడిన ప్రాంతాన్ని పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడారు. ప్రతిఏటా గండిపడి పంటలు దెబ్బతింటున్నాయని, ఆర్థికంగా నష్టపోతున్నామని వారు మంత్రి ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. వైసీపీ హయాంలో నాటి ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర హామీ ఇచ్చినా నెరవేరలేదని పేర్కొన్నారు. స్పందించిన మంత్రి సంధ్యారాణి ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అంచనాలు రూపొందించి అందజేయాలని సూచించారు. అనంతరం, జగన్నాధపురం వద్ద కొట్టుకుపోయిన పైపు కల్వర్టును మంత్రి పరిశీలించారు. తక్షణ మరమ్మతులు నిమిత్తం రెండున్నర లక్షల రూపాయలు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఇక్కడ కల్వర్టు, బ్రిడ్జి ఈరెండింటిలో ఏదైతే ప్రయోజనంగా ఉంటుందో గుర్తించి తన దృష్టికి తీసుకురావాలని మంత్రి సంధ్యారాణి సూచించారు. బొత్స వ్యాఖ్యలు అనుచితం ఇలాఉండగా, గోవా గవర్నరు అశోక్ గజపతిరాజుపై ఎమ్మెల్సీ బొత్స వ్యాఖ్యలను మంత్రి సంధ్యారాణి తప్పుబట్టారు. వాటిని ఆయన విజ్ఞతకే వదిలిపెడుతున్నానని విలేకరుల ప్రశ్నకు సమాధానంగా అన్నారు.అశోక్ గజపతిరాజు ను విమర్శించే స్థాయి ఏ నేతకు లేదని అన్నాడు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు చలమూరు వెంకట్రావు, గెద్ద అన్నవరం, రెడ్డి ఆదినారాయణ, టిడిపిమండల నాయకులు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.


## సెప్టెంబర్ 9న రైతుల సమస్యల పై నిరసన




అక్షర విజేత పెందుర్తి:: పెందుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అధీప్ రాజ్ క్యాంపు కార్యాలయంలో సోమవారం అన్నదాత పోరు కార్యక్రమం పోస్టర్ ను నియోజకవర్గం నాయకులతొ కలసి ఆవిష్కరించారు,వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆద్వర్యంలో మంగళవారం ఉదయం జిల్లా %=ఖూ% కార్యాలయంలో రైతు సమస్యల పై వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని పెందుర్తి నియోజకవర్గం నుంచి ప్రతిఒక్కరు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో బైలపూడి భగవాన్ జయరాం, శరగడం చిన్న అప్పలనాయుడు,గండి రవికుమార్, బోకం రామానాయుడు,మధుపాడ అంజి,కోతన రాము,రైతు విభాగం అధ్యక్షులు మరియు సర్పంచ్ వడ్డాది అప్పలరాజు,మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి శ్రీను,సర్పంచ్ లు సబ్బవరపు నారాయణ మూర్తి,ప్రకాష్,కోరుబిల్లి శ్రీను,బోని నాయుడు,బొడ్డపల్లి హేమంత్ కుమార్,వార్డు అధ్యక్షులు రాపర్తి మాధవ్ రావు,మెంతి మహేష్,దాసరి సత్తిబాబు,తమర్ల నర్సింగ్,పీతల అప్పలరాజు,బి ఎన్ రాజు, యతిరాజుల నాగేశ్వరావు,బల్ల రంబాబు,కోరాడ చందు యాదవ్, ఎన్ పి రాజు,నాగభూషణ, బుజ్జి, వాసు,ఐడి బాబు,ఎడ్ల నాయుడు,కనక రాజు తదితరులు ఉన్నారు.

## బిఅర్ఐజి. మున్సిపల్ హైస్కూల్ నందు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా.వైస్ చైర్మన్ పిల్లికోటి....





అక్షర విజేత చిలకలూరిపేట : స్థానిక భారత రత్న ఇందిర గాంధీ మున్సిపల్ పాఠశాల లో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తనికి చేశారు విద్యార్థులకు అన్నం వడ్డించి వారు ఆహార పదార్థాలు రుచి చూశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణంలో ఉన్న మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛమైన తాగునీరు, రుచికరమైన నాణ్యమైన ఆహారం, పరిసరాల పరిశుభ్రత ,పరి శుభ్రమైన వ్యక్తిగత మరుగుదొడ్లు వాటి నిర్వహణను తనిఖీ చేయడం జరిగిందని , విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు కొనసాగాలని మాజీ మంత్రి గౌరవ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గారు మార్గదర్శనం మేరకు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు వాటి అమలుకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా.వైస్ చైర్మన్ పిల్లి కోటి,పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయ తర సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

## 15 నెలల్లో చంద్రబాబు కనివినీ ఎరుగని సంక్షేమం అందించారు : ప్రత్తిపాటి

అక్షర విజేత చిలకలూరిపేట : - 15 ఏళ్లు ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంటే జరిగే మేలు ప్రజలకు వివరించండి.- జగన్, వైసీపీ అసత్యప్రచారాన్ని తిప్పికొట్టి, పథకాలపై విస్తృత ప్రచారం చేయండి ఉరవకొండ పార్టీ శ్రేణులకు మాజీమంత్రి ప్రత్తిపాటి మార్గనిర్దేశం కష్టనష్టాలు అధిగమించి, సవాళ్లు... సంక్షోభాలను అవకాశాలుగా మలిచి ప్రజలకోసం ఏ ముఖ్యమంత్రికీ సాధ్యంకానన్ని సంక్షేమపథకాలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 'సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్' విజయోత్సవ సభ నిర్వహణలో భాగంగా టీడీపీ అధిష్ఠానం ఆదేశాలమేరకు ప్రత్తిపాటి సోమవారం ఉరవకొండ నియోజకవర్గ శ్రేణులతో సమావేశమయ్యారు. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తో కలిసి స్థానిక పార్టీ కార్యాలయంలో నేతలు, కార్యకర్తల అభిప్రాయాలు, ఆలోచనలు తెలుసుకున్న అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. 15నెలల పాలనలో కూటమిప్రభుత్వం కనివినీ ఎరుగని రీతిలో ప్రజలకు సుపరిపాలన అందించిందన్న ప్రత్తిపాటి... మరో 15 ఏళ్లపాటు మనప్రభుత్వం అధికారంలో ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రజలతో మమేకమై పథకాలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. కూటమిప్రభుత్వమే 15 ఏళ్లు అధికారంలో ఉండాలని, అప్పుడే రాష్ట్రం దేశం గర్వించే





స్థాయిలో అభివృద్ధి చెందుతుందంటున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యల్లోని వాస్తవాన్ని పార్టీ శ్రేణులు గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు.

**ఐదేళ్లు ప్రజలకు ఏమీ చేయలేదు కాబట్టే.. వైసీపీ అవాస్తవాలు నమ్ముకుంది**

జగన్ పచ్చి అబద్ధాలకోరని, ఆయన.. వైసీపీ చేస్తున్న అసత్యప్రచారాన్ని ఎప్పటికప్పుడు టీడీపీ శ్రేణులు సమర్థంగా తిప్పికొట్టాలన్నారు. కేంద్రప్రభుత్వమిచ్చిన నిధుల్ని పక్కదారి పట్టించి, ఒక్క మెడికల్ కాలేజీకూడా సక్రమంగా పూర్తిచేయని జగన్, 17 కాలేజీలు కట్టించినట్టు చెప్పుకోవడం సిగ్గుచేటని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ఇలా అన్ని విషయాల్లో జగన్..వైసీపీ దుష్ప్రచారాన్నే నమ్ముకున్నాయని, ఐదేళ్లు ప్రజలకు ఏమీ చేయలేదు కాబట్టే ఆ పార్టీ అవాస్తవాలతో నెట్టుకొస్తోందన్నారు. తమ పాలనలో ప్రజలకు ఈ మంచి చేశాము..ఫలానా అభివృద్ధి చేశామని చెప్పుకోలేని నిస్సహాయ స్థితిలో, పనిచేస్తున్న ప్రభుత్వంపై వైసీపీ విమర్శలు చేస్తోందన్నారు.

## జగన్ అసెంబ్లీ వెళ్లకుండా వీధి నాటకాలతో ప్రయోజనం లేదు

**నమ్మి ఓట్లేసిన ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలి**

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

అక్షర విజేత చిలకలూరిపేట : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని ప్రతిపక్ష పార్టీ నేత వైఎస్ జగన్ అసెంబ్లీకి వెళ్లాలని, నియమావళి ప్రకారం అధికారికంగా విపక్ష హోదా వైసీపీకి రాదని తెలసి కూడా అసెంబ్లీ రాకుండా వీధి నాటకాలు ఆడటం సరికాదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమౌతున్న నేపథ్యంలో ప్రభుత్వంపై వైసీపీ చేసిన విమర్శలకు సమాధానాలు రాగబట్టుకునే అవకాశం ఉంటుందన్నారు.

**నమ్మి ఓట్లేసిన ప్రజలకు సమాధానం చెప్పాలి...**

అసెంబ్లీకి వెళ్లక పోతే నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత వైసీపీ ఎమ్మెల్యులు, అధినేత జగన్‌పై ఉందని



బాలాజి చెప్పారు. ఏ రాజకీయ పార్టీ యైనా ఒకవైపు ప్రజల్లోకి వెళ్లి తన ఉనికిని చాటుకోవాల్సిన అవసరం, మరోవైపు అసెంబ్లీ కార్యక్రమాల్లో హాజరు కావాల్సిన బాధ్యత కూడా ఉంటాయని తెలిపారు. ఈ రెండు అవకాశాల్లో ఏదైనా సరిగ్గా ఉపయోగించకపోతే వైసీపీకి భవిష్యత్తులో మరింత నష్టమే మిగిలే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై చర్చిద్దాం, మీకు కావాల్సినన్ని గంటలు మైక్ ఇస్తామని పలువురు పెద్దలు సూచిస్తున్నా,బయట సాక్షి టీవీ, సాక్షి పేపర్లలో మాత్రమే ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారం చేసుకోవడం అలవాటుగా మారందన్నారు. అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై చర్చించడానికి సాకులు చెబుతున్నారని, అవకాశం లేని ప్రతిపక్ష హోదా ఇవ్వాలని అడ్డగోలుగా వాదిస్తున్నారని ఆరోపించారు. ప్రజల సమస్యలను ప్రస్తావించడానికి, ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి అసెంబ్లీయే సరైన వేదిక అని గుర్తుంచుకోవాలని కోరారు. వ్యక్తిగత అహంకారాలను పక్కన పెట్టి సభకు హాజరై ప్రజల కోసం గళమెత్తితేనే ప్రజలకు న్యాయం చేసిన వారౌతారని హితవు పలికారు.

## పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్

అక్షర విజేత పల్నాడు జిల్లా :ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 111 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు. సత్తెనపల్లి మండలం అబ్బూరు గ్రామానికి చెందిన పత్తిపాటి శివన్నారాయణ అను అతను దీపాల దిన్నె గ్రామంలోని సబ్ స్టేషన్లో పనిచేస్తున్నట్లు,ఇటీవల సి ఓ ఎస్ టీ సి ఓ యాప్ నందు 2,12,130/- రూపాయలు పెట్టుబడి పెట్టగా 52,470/- రూపాయలు వెనక్కు పంపినట్లు మిగిలిన డబ్బులు వెనక్కి పంపాలంటే ఎక్కువ మొత్తంలో పెట్టుబడి చేస్తే మనకు పంపిస్తామని చెప్పగా మోసపోయినట్లు తెలుసుకొని తనకు న్యాయం చేయవలసిందిగా ఎస్పీని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. చిలకలూరిపేట మండలం తాతపూడి గ్రామానికి చెందిన ఇంటూరి సుబ్బాయమ్మ 1.70 సెంట్ల భూమిని తన పెద్ద కుమారుడైన ఇంటూరి రంగనాథ్ బాబు పేరిట వీలునామా రాసి ఇవ్వగా తన పెద్ద కుమారుడు మరణానంతరం రఘునాధ బాబు పేరిట ఉన్న వీలునామా ను రద్దు పరిచి ఫిర్యాది తన పేరిట ఆన్లైన్ చేయించుకోవడం జరిగింది. కొంతకాలం తర్వాత ఇంటూరి రఘునాధ బాబు కుమారుడైన సుమంత్ ఫిర్యాది బాగోగులన్నియు చూసుకుంటానని చెప్పి నమ్మించి ఫిర్యాది పేరిట ఉన్న 1.70 సెంట్ల భూమిని తన పేరిట మార్చుకున్నట్లు, అవి కాకుండా అన్ని పేపర్ల పై సంతకములు చేయించుకుని 12 సవర్ల బంగారం, పది లక్షల డబ్బులు అప్పుగా తీసుకున్నట్లు నోట్లు వ్రాయించి మోసం చేసినందుకు గాను ఫిర్యాది తగిన న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. చిలకలూరిపేట మండలం పసుమతి గ్రామానికి చెందిన మందపల్లి ప్రసన్న ఆంజనేయులు క్రితం హైదరాబాద్ నందు చిన్న ప్రైవేటు ఉద్యోగం చేసినట్లు ఆ సమయంలో కె. ఉపేందర్ రెడ్డి అను అతను పరిచయమైనట్లు, తరువాత ఫిర్యాదు అక్కడి నుండి వచ్చి తన స్వగ్రామంలో ఉంటున్నట్లు, ది.10/07/2024 వ తేదీన ఉపేందర్ రెడ్డి ఫిర్యాదికి ఫోన్ చేసి తనకు తెలిసిన గూడపాటి ప్రసాద్ మరియు అతని భార్య గోడపాటి రాధిక అను వారి కన్స్ట్రక్షన్ చివరి స్టేజిలో



ఉన్నట్లు, డబ్బులు అవసరం అయినట్లు, డబ్బులు సర్దుబాటు చేస్తే ఒక సంవత్సరం కాలంలో తిరిగి ఇస్తారు అనగా ఫిర్యాది గూడపాటి ప్రసాద్ మరియు గోడపాటి రాధికతో మాట్లాడించమని చెప్పగా గూడపాటి ప్రసాద్ మరియు అతని భార్య గూడపాటి రాధిక ఫిర్యాదికి ఫోన్ చేసి ఒక సంవత్సర కాలంలో మీ డబ్బులు తిరిగి ఇచ్చేస్తాము. ఇబ్బందుల్లో ఉన్నాము అప్పుగా ఇవ్వమనగా ఫిర్యాది గ్రామంలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు నందు దాచి ఉంచిన 15 లక్షల రూపాయలు పసుమర్రు ఫిర్యాది బ్యాంకు ఖాతా నుండి వారి బ్యాంకు ఖాతా కు 18.07.2024 న ఎన్ ఈ ఎఫ్ టీ ద్వారా బదిలీ చేయడం జరిగినట్లు, అయితే సదరు గడువు సంవత్సరం పూర్తయిన వెంటనే ఫిర్యాదు తన డబ్బులు తనకు తిరిగి చెల్లించమని అడుగగా వారి వద్ద నుండి ఎటువంటి స్పందన రాకపోయేటప్పటికి ఒక లీగల్ నోటీసు పంపడం జరిగినట్లు, అది అందుకున్న వెంటనే గుడిపాటి రాధిక మరియు గుడిపాటి ప్రసాద్ లు ఫిర్యాదుకు ఫోన్ చేసి లీగల్ నోటీసు పంపిస్తే డబ్బులు వస్తాయి అనుకుంటున్నావా అని తిడుతూ నానా దుర్భాషలాడుతూ బెదిరించి భయభ్రాంతులకు గురిచేసినందుకు గాను వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకొనవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. చిలకలూరిపేట కు చెందిన విప్పర్ల ఏడుకొండలు అని అతను వారి దగ్గర బంధువు అయిన భూపతి వీరాంజనేయులు అను అతనికి షేర్స్ లో వ్యాపారం నిమిత్తం ఫిర్యాది మరియు ఫిర్యాదు స్నేహితుల వద్ద నుండి 11,70,000/- రూపాయలు అప్పుగా తీసుకున్నట్లు అప్పుగా తీసుకున్న డబ్బుకు 1%



వడ్డీ ఇస్తానని చెప్పి రెండున్నర నెలల తరువాత భార్య మరియు పిల్లలను తీసుకొని ఇంటి నుండి వెళ్లిపోయినట్లు, అతని గురించి వారి తల్లిదండ్రులను అడుగగా ఎక్కడికి వెళ్ళినారో తెలియదు అని సమాధానం చెబుతున్నట్లు కావున తనకు న్యాయం చేయవలసిందిగా ఫిర్యాది ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. గురజాల మండలం పులిపాడు గ్రామానికి చెందిన తమ్మిశెట్టి దుర్గా పెద్ద కుమారుడు అయిన తమ్మిశెట్టి నవీన్ గత మూడు సంవత్సరాల క్రితం వారి ఇంటి పక్కన వారు చెట్టు కొమ్మలు కొట్టినప్పుడు స్తంభం పడి కరెంటు షాక్ తో చనిపోయినట్లు, అప్పుడు పెద్ద మనుషుల సమక్షంలో 2,00,000/- రూపాయలు ఇచ్చినట్లు, ఫిర్యాది భర్త డబ్బులు తీసుకొని వెళ్ళి ఎవరికి చెప్పకుండా రెండో వివాహం చేసుకున్నట్లు, ఫిర్యాదిని చీటికిమాటికి కొడుతూ అనేక ఇబ్బందులకు గురి చేస్తూ దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు, అతనికి ఫిర్యాది అత్తమామలు మరియు రెండవ భార్య సహకరిస్తున్నందుకు గాను వారిపై తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహాయ సహకారాలు అందించారు. ఈ పి జి ఆర్ ఎస్ నందు ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ (పరిపాలన) జె వి.సంతోష్ , నరసరావు పేట మహిళా పోలీస్ స్టేషన్ డి ఎస్ పి ఎం.వెంకటరమణ పాల్గొన్నారు.

## ఎరువులు అక్రమంగా తరలించే వారిని పై కఠిన చర్యలు తీసుకోవాలని

**మంత్రి నాదెండ్ల మనోహర్**

అక్షరవిజేత., ఏలూరు: జిల్లాలో ఎరువులను అక్రమంగా నిల్వ చేయడం, అక్రమంగా తరలించే వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలనీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో సోమవారం జిల్లాలో ఎరువుల సరఫరా, పంపిణీపై సంబంధిత శాఖల అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా అధికంగా ఈ సంవత్సరం జిల్లాకు యూరియా, డిఏ పి , తదితర ఎరువులను జిల్లాకు అధికంగా అందించామన్నారు. ప్రస్తుత సీజన్లో 33 వేల 762 మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరం కాగా, ఇప్పటికే 30 వేల 557 టన్నులను అందించామని, మరో రెండు రోజుల్లో మరో 2200 మెట్రిక్ టన్నులు అందుబాటులోనికి రానున్నదన్నారు. ఎరువుల పంపిణీ విషయంలో రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అయినప్పటికీ కొంతమంది రైతులు ముందుజాగ్రత్తగా ఎరువులను అదనంగా కొనుగోలు చేయడంతో తాత్కాలికంగా కొరత ఏర్పడిందని, అయినప్పటికీ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎరువులను అందుబాటులో ఉంటున్నామన్నారు. జిల్లా నుండి ఎరువులు తరలిపోకుండా 29 చెక్ పోస్టులలో నిఘా పెట్టడం జరిగిందని, నిఘాను మరింత పెంచాలన్నారు. జిల్లా నుండి ఎరువులు ఇతర ప్రాంతాలకు తరలిపోకుండా చూడాలని, అక్రమంగా తరలించేవారిపై, ఎరువులను బ్లాక్ మార్కెటింగ్, దారిమళ్లించే వారిపై, అధిక ధరలకు అమ్మడం, అక్రమంగా నిల్వ చేసేవారిపై 6ఏ కేసులు కాకుండా పీడీ ఆక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు పడేలా చూడాలన్నారు. ఎరువుల కొరత ఏర్పడిందనే దుష్ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. ఆయిల్ పామ్ లో యూరియా వినియోగం తగ్గించేలా రైతులకు అవగాహన కలిగించాలన్నారు. కూటమి ప్రభుత్వం రైతు శ్రేయస్సే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని, అన్ని విషయాలలోనూ ప్రతీ రైతుకు అండగా నిలుస్తుందన్నారు. సాగులో యాంత్రీకరణను పెంచడం ద్వారా సాగు ఖర్చును తగ్గించి, రైతాంగానికి అధిక దిగుబడి, ఆదాయం పొందేలా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులకు గత ప్రభుత్వం బకాయిలు పడిన 1674 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం చేపట్టిన



నెలరోజులలోనే పూర్తిగా చెల్లించిందని, రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందనడానికి నిదర్శనమన్నారు. జిల్లాలో రైతులకు 530 పంపిణీ కేంద్రాల ద్వారా ఎరువులను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని, రైతులలో భరోసా నింపేందుకు అన్ని నియోజకవర్గాలలోనూ మండల స్థాయిలో ఎరువుల పంపిణీ ప్రణాళిక, కొరత లేదన్న విషయాలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎరువుల పంపిణీలో రైతుల సమస్యలను తెలియజేసేందుకు సంబంధిత అధికారుల ఫోన్ నంబర్ల వివరాలను జిల్లాలోని అన్ని సొసైటీలు, ఎరువుల డీలర్లు, డిసిఎంఎస్ కేంద్రాలు, రైతు సేవ కేంద్రాల వద్ద ప్రదర్శించాలన్నారు. రాష్ట్రంలో ఎరువుల పంపిణీపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతీరోజు జిల్లాల కలెక్టర్లతో సమీక్షిస్తున్నారని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారన్నారు. ఖరీఫ్ లో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం ఖరీఫ్ సీజన్లో గతంలో కన్నా అధికంగా 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణను లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ధాన్యం సేకరించిన 48 గంటలలోగా రైతుల ఖాతాలలోకి సొమ్ము జమ చేస్తామన్నారు. కాల్ సెంటర్ కు వచ్చే రైతుల సమస్యలపై 24 గంటలలోగా పరిష్కరించాలన్నారు. ఎరువుల పంపిణీలో ఆన్లైన్లో సర్వర్ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సర కన్నా అధికంగా ప్రస్తుత వ్యవసాయ సీజన్లో ఎరువులను రైతులకు అందించారన్నారు. సూపర్ సిక్స్ కార్యక్రమాలతో కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని , ఇది భరించలేని కొందరు లేని కొరతను సృష్టించి రైతులను రెచ్చగొడుతున్నారని, వాటిని తిప్పికొట్టాలన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలతో రైతులకు ఎరువులను సక్రమంగా పంపిణీ జరిగిందన్నారు. రైతు సేవా కేంద్రాల పరిధిలో గోడౌన్లను స్టాక్ పాయింట్ లుగా ఉపయోగించుకుని గ్రామ స్థాయిలో ఎరువులు పంపిణీ జరిగేలా



చూడాలన్నారు. "రైతులెవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, రైతులు అందరికీ యూరియాను అందచేస్తున్నామన్నారు. కొన్ని మీడియా కథనాల్లో యూరియా కొరత అంటూ వస్తున్న వార్తలతో అభద్రతకు గురై రైతులు ఆందోళన చెందడం వల్ల యూరియా కృత్రిమ కొరత ఏర్పడుతుందని, . అయితే అదనంగా యూరియా తీసుకున్న రైతులకు సుదీర్ఘ కాలం నిల్వ చేసుకునే అవకాశం కూడా వారికి ఉండదన్నారు. సొసైటీలకు అందించే యూరియా స్టాకులు ఒకేసారి అవసరమైన మేర అందించటం , అదే విధంగా యూరియా స్టాక్ వచ్చిన వెంటనే రైతులకు అందించేలా ఈ-పాస్ సాంకేతిక సమస్యలను పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు. చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలోని రైతులకు ఎరువుల పంపిణీ సక్రమంగా జరిగిందని, జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయాధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని, రైతుల అవసరాలకు తగినవిధంగా ఎరువులు అందించారన్నారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో ఎరువుల కొరత లేదన్నారు. ప్రస్తుతం 229 మెట్రిక్ టన్నులు నిల్వలు ఉన్నాయని, సెప్టెంబర్ నెలకు మరో 200 మెట్రిక్ టన్నులు అవసరమవుతాయన్నారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాలలో 10 వేల ఎకరాలలో ప్రత్తి, మిర్చి పంటలు వేస్తున్నారని, వాటికి యూరియా సరఫరా చేయాలనీ కోరారు. డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ మాట్లాడుతూ తమ 21 బ్రాంచీలలో 396 టన్నుల ఎరువుల నిల్వలు ఉంచి, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పారదర్శకంగా ఎరువుల పంపిణీ చేస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, ఉద్యానవనాలాధికారి రామ్మోహన్, జిల్లా సహకారాధికారి ఆరిమిల్లి శ్రీనివాస్, మార్కెఫెడ్ అధికారి సిహెచ్. ప్రసాద్ గుప్త, జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రజల పై జి ఎస్ టి భారాన్ని తగ్గించిన బి జె పి ప్రభుత్వం



అక్షర విజేత జీలుగుమిల్లి : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల బి జె పి నాయకులు చాత్రాతి ప్రసాద్ గుడ్ల రాంబాబు,మండల నాయకులు జి ఎస్ టి సంస్కరణలతో సామాన్యులకు ఆర్థిక భారాన్ని తగ్గించిన మన ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ అలాగే ఆర్థిక మంత్రి గౌరవనీయులు శ్రీ నిర్మల సీతారామన్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలపై ఉన్న అదనపు భారాన్ని బిజెపి ప్రభుత్వం తగ్గించిందని హర్షం వ్యక్తం చేశారు

## అన్నదాత పోరు - రైతన్నకు బాసటగా వైఎస్సార్‌సీపీ పోస్టర్లను ఆవిష్కరణ



అక్షర విజేత చిలకలూరిపేట : అన్నదాత పోరుకు వైఎస్సార్‌సీపీ బాసటగా నిలుస్తుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి, నియోజకవర్గ ఇంచార్జి విడదల రజని అన్నారు. ఈ సందర్భంగా ఆమె అన్నదాత పోరు - రైతన్నకు బాసటగా వైఎస్సార్‌సీపీ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విడదల రజని మాట్లాడుతూరైతుల సమస్యలపై వైఎస్సార్‌సీపీ పోరాడుతుందని, వారికి అండగా ఉంటుందని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె విమర్శించారు. రైతుల పక్షాన వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ పోరాడుతుందని, వారి హక్కుల కోసం నిలబడుతుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు చిలకలూరిపేట పురపాలక సంఘంలో అత్యవసర సమావేశం.



అక్షర విజేత చిలకలూరిపేట : చిలకలూరిపేట మున్సిపల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో రేపు (మంగళవారం) అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్ లో ఈ సమావేశం జరగనుంది.ఈ సమావేశంలో కీలకమైన అంశాలపై కౌన్సిలర్లు చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు.

## జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎరువుల సరఫరా మరియు పంపిణీపై నిర్వహించిన సమీక్షా సమావేశం



అక్షర విజేత జీలుగుమిల్లి: ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ తో కలిసి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %- %ఎరువుల విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని, ప్రతి మండలంలో సరిపడా యూరియా స్టాక్‌లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని పిలుపునిచ్చారు. అలాగే నియోజకవర్గంలోని కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో పత్తి, మిర్చి సాగు అధికంగా ఉన్న నేపథ్యంలో, అక్కడి రైతులకు మరింత యూరియా అవసరమవుతుందని గుర్తుచేశారు. తగిన సమయానికి సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు.

## గామ స్థాయిలో యూరియా అవగాహన బృందాలు ఏర్పాటు..

**జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు**



అక్షర విజేత పల్నాడు జిల్లా: యూరియా గురించి రైతుల్లో ఆందోళనలు తొలగిస్తూ, వాస్తవ పరిస్థితులను వివరించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన బృందాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వెల్లడించారు. వీఆర్వో,మహిళా పోలీసు, వ్యవసాయ/ఉద్యాన సహాయకులు బృందంలో సభ్యులుగా వ్యవహరిస్తారన్నారు. సోమవారం మధ్యాహ్నం యూరియా అంశంపై జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.అవగాహన బృందాలు ప్రతి రైతు వద్దకూ వెళ్లి జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్న విషయం వివరించాలన్నారు. యూరియా పొందడంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు,సాగు చేసిన భూమికి అవసరమైన యూరియా రైతులకు లభించిందా అనే అంశాలపై అధికారులకు నివేదిస్తారన్నారు. వారం రోజుల పాటూ అవగాహన బృందాలు గ్రామాల్లో పర్యటించాలన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదన్న విషయం స్పష్టం చేస్తూనే,అవసరానికి మించి యూరియా కొనుగోళ్లు చేయవద్దని రైతులకు విజ్ఞప్తి చేయాలన్నారు.రానున్న మూడు రోజులు మండల స్పెషల్ ఆఫీసర్లు మండలాల్లోనే తిష్టవేసి యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలన్నారు.

## వ్యవసాయ డ్రోన్లను ప్రారంభించిన ప్రభుత్వ విప్ దివ్య.




అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం వ్యవసాయ సాగులో రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య కోరారు.యాంత్రీకరణను అనుకరిస్తే ఓం వైపు పెట్టుబడులు తగ్గించుకోవచ్చని మరో వైపు అధిక పెట్టుబడులు సాధించుకోవచ్చని ఆమె అన్నారు.తుని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అధ్యక్షతన టి.తిమ్మాపురంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన యనమల దివ్య సీనియర్ నేత యనమల రాజేష్ కూటమి నేతలతో కలిసి, వల్లూరు ,తిమ్మాపురం గ్రామాలకు చెందిన ఇద్దరు రైతులకు సబ్సిడీ తో ప్రభుత్వం ఇచ్చిన రెండు వ్యవసాయ డ్రోన్లను ప్రారంభించారు.వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం ప్రోత్సహకాలను అందిస్తుందన్నారు ఈకార్యక్రమంలో తుని మండల %వీరా% బొప్పన రాము,కాపారపు అబ్బులు, అత్తి అచ్యుత రావు, అత్తి సత్తిబాబు పోల్నాటి కృష్ణ,ఎడ్ల అప్పలరావు, అత్తి వెంకట సుబ్బారావు,బండి త్రిమూర్తులు రెడ్డి మాణిక్యాలు, అత్తి నర్సింహమూర్తి, అత్తి పెద్ద సత్యనారాయణ ,రావి సుబ్బారావు,చిట్టూరి రమణయ్య పాటు సోసైటీ అధ్యక్షుడు లాయర్ కృష్ణ,గజ్జి రాంబాబు,కొల్లి సత్యనారాయణ, కుర్రా వెంకట రమణ,దాసరి ఈశ్వరరావు,కొత్తూరి బుజ్జి,కుర్రా వెంకట శివకృష్ణ తమరాన సత్యనారాయణ, తమరాన రామకృష్ణ,అరిగెల నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వీరాట్నంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**అమూల్య నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో చదలవాడ ఆదిత్య, సాయి పల్లవి లు ఉచిత వైద్య సేవలు అందించారు**

**ప్రజాసేవలో తండ్రి బాటలోనే తనయుడు**

**నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు తనయుడు చదలవాడ ఆదిత్య అశేష ప్రజాదరణ పొందారు**



అక్షర విజేత నరసరావుపేట : నరసరావుపేట నియోజకవర్గంలోని రొంపిచర్ల మండలం వీరాట్నం గ్రామంలో అమూల్య నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు తనయుడు చదలవాడ ఆదిత్య మరియు కోడలు సాయి ప్రణవి ఉచిత వైద్య సేవలు అందించి, పేద ప్రజల ఆరోగ్య సంరక్షణలో తమ వంతు కృషి చేశారు.ఈ వైద్య శిబిరంలో అశేషంగా ప్రజలు పాల్గొన్నారు. ఆర్థిక స్తోమత లేని అనేకమంది పేదలు ఈ కార్యక్రమంలో ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ సదుపాయాలను సద్వినియోగం చేసుకున్నారు. శిబిరంలో ఆయాసం, దగ్గు, జలుబు, మలేరియా, డెంగ్యూ జ్వరాలు, థైరాయిడ్ సమస్యలు, బీపీ, షుగర్, ఆర్థోపెడిక్ సమస్యలు వంటి వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు చదలవాడ ఆదిత్య మరియు సాయి ప్రణవి ఈ శిబిరంలో చూపిన సేవా తత్పరత స్థానికుల మన్ననలు పొందింది. మూడు శతాబ్దాలుగా వైద్య సేవల్లో అందరి ఆదరణ పొందిన ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు అడుగుజాడల్లో వారి తనయుడు ఆదిత్య కూడా నడుస్తూ, నిత్యం పేద ప్రజల ఆరోగ్య బాగోగుల కోసం కృషి చేస్తున్నారని స్థానికులు ప్రశంసించారు. డాక్టర్ సాయి ప్రణవి కూడా తన వైద్య నైపుణ్యంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవా కార్యక్రమంలో కీలక పాత్ర పోషించారు.ఈ శిబిరం ద్వారా వైద్య సేవలు అందుకున్న గ్రామస్థులు, ఉచిత వైద్యం, మందుల పంపిణీ వంటి సౌకర్యాలపై ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబు కుటుంబం యొక్క సామాజిక సేవా స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల అవసరాన్ని తీర్చడంలో ఒక మైలురాయిగా నిలిచింది.అమూల్య నర్సింగ్ హెూమ్ ఈ తరహా వైద్య శిబిరాలను భవిష్యత్తులోనూ కొనసాగించి, మరిన్ని ప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## ఇమామ్, మౌజమ్ లకు బకాయిలపడ్డ జీతాలు వెంటనే విడుదల చేయాలి



అక్షర విజేత. విశాఖ బ్యూరో:: ఇమామ్,మౌజమ్ లకు పదకొండు నెలలుగా బకాయి పడ్డ జీతాలను వెంటనే విడుదల చేయాలని ముస్లిం పెద్దలు,పార్టీ నేతలతో కలిసి విశాఖ జిల్లా వైఎస్సార్ సిపి అధ్యక్షుడు కేకె రాజు ముస్లిం పెద్దలు తొ కలిసి సోమవారం కలెక్టర్ కు వినతి పత్రం అందజేసారు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు 53వ వార్డు కార్పొరేటర్ భర్కత్ అలీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కె.కె రాజు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉన్న మైనార్టీ ముస్లిం లకు భద్రత కల్పించాలని వారికి రాజకీయంగా, ఆర్థికంగా, అండగా ఉండాలని వారి యొక్క ఉన్నతను కోరుతూ వారికి 4% పర్సెంట్ రిజర్వేషన్ కల్పించిన ఘనత దివంగత మహానేత డాక్టర్ శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి దే అన్నారు, మైనార్టీలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలనే దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ వైసిపి ప్రభుత్వం లో నాటి ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ముస్లిం లకు రాజకీయంగా ఉన్నత పదవులు లో సముచిత స్థానం కల్పించారన్నారు, వైసీపీ ప్రభుత్వం అధికారంలో ముఖ్యమంత్రిగా ఉన్న వై.యస్ జగన్మోహన్ రెడ్డి ముస్లిం కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ధ్యేయంతో మసీదులో పనిచేస్తున్న ఇమామ్ లకు 10,వేలు రూపాయలు మౌజమ్ లకు 5 వేలు రూపాయలు ప్రతి నెల ఇచ్చి వారికి ఆర్థిక భరోసా కల్పించారని గుర్తు చేశారు,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింల సంక్షేమాన్ని విస్మరించి వారికి ప్రభుత్వం కల్పించవలసిన కనీస సంక్షేమ పథకాలు కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు,మైనార్టీలకు అండగా ఉండాలని మైనార్టీల తరఫున ఈ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఎవరైనా మాట్లాడితే ఈ రాష్ట్రంలో కులాల మధ్య ,మతాలు మధ్య చిచ్చుపెట్టే విధంగా కవ్వింపు చర్యలకు ఈ కూటమి ప్రభుత్వం పాల్పడుతుందన్నారు,ఎన్నికల సమయంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి నేటి వరకు ఇమామ్, లకు మౌజమ్ లకు ప్రతి నెల ఇవ్వవలసిన ఆర్థిక సాయం తక్షణమే అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమం లో నియోజక వర్గ సమన్వయ కర్తలు శ్రీ మెల్లి అప్పారావు,తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి,పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధి, రాష్ట్ర అనుబంధ విభాగల అధ్యక్షులు పేర్ల విజయ చంద్ర , పార్టీ నాయకులు అల్లంపల్లి రాజు బాబు , డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్ , పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు శ్రీ మతి పెడాడ రమణి కుమారి , సనపల రవీంద్ర భరత్ , దేవరకొండ మార్కెండేయులు , బోని శివ రామ కృష్ణ , కార్పొరేటర్లు మహ్మద్ ఇమ్రాన్ , కో ఆప్షన సభ్యులు ఎం.డి షరీఫ్ , రాష్ట్ర, జిల్లా, నియోజక , వార్డు మైనారిటీ నాయకులు కే.వి.బాబా , మక్బుల్, బిలాల్, మహమద్ అయ్యిన, మునిర్, సౌకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## దొండవాక గ్రామపంచాయతీ లో జరిగిన ప్రజా దర్బార్ కు విశేష స్పందన.....

**ప్రభుత్వ విప్ దివ్య.**



అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం చూడరాదని ఇదే

సమయంలో ప్రజలు కూడ అధికారులకు సహకరించాలని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు.తుని మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అధ్యక్షతన దొండవాక పంచాయితీ జరిగిన ప్రజా దర్బార్ కు సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్య హాజరైయ్యారు .తొలి ఏడాది లోనే దొండవాక పంచాయితీలో 90 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం రిగిందన్నారు . ప్రజాదర్బార్...ప్రజాసమస్యల పరిష్కార వేదిక.ప్రభుత్వ విఫ్ యనమల దివ్య సారథ్యం వహిస్తున్న ప్రజాదర్బార్ ఇన్నాళ్లు సమస్యలతో చితికిన సామాన్యులకు వరప్రదాయినిగా నిలిచింది.నిరంతరం నియోజకవర్గ నలుమూలల పర్యటిస్తున్న ఎమ్మెల్యే యనమల దివ్య ప్రజల సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపుతున్న తీరు ఆమె సుపరిపాలనకు అద్దం పడుతోంది.అందుకనే యనమల దివ్య నిర్వహించే ప్రజాదర్బార్ కు గంపెడాశతో వచ్చిన ప్రజలు ఏళ్ళ తరబడి నలుగుతున్న సమస్యలను యనమల దివ్య ఇట్టే పలరిష్కరించిన తీరుపై తుని మండలం దొండవాక ప్రజలు ఆనందపరవశ్యులైయ్యారు.తునిమండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అధ్యక్షతన దొండవాకలో ఆపంచాయితీ సీనియర్ నేత మాజీ సర్పంచ్ గంట్ల సత్యనారాయణ పర్యవేక్షణలో ప్రజాదర్బార్ సూపర్ హిట్ అయింది.సీనియర్‌నేత యనమల రాజేష్, వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజాదర్బార్ వేదికపై ఆశీనులైన ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ప్రజల నుంచి వారి సమస్యలను సావధానంగా అడిగి తెలుసుకున్నారు.కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపించిన ఎమ్మెల్యే శాఖా పరమైన సమస్యలను పరిశీలించి ధ్యమైనంత తొందరగా పరిష్కరించాలని సంబందిత అధికారులను ఆదేశించారూ ఎమ్మెల్యే యనమల దివ్య. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ బూసా అప్పారావు,స్థానిక నాయకులు జోగా దేవుడు,గంట్ల చిట్టిబాబు,గంట్ల చిన్నారావు,లంక నానాజీ బూసా నానాజీ,బాలేపల్లి శ్రీను, ఎలమంచిలి శ్రీను,పేరూరి గంగరాజు,మడకల శ్రీనివాసరావు,మంతిన బాబూరావు నాయకులు మోతుకూరి వెంకటేష్ ఎస్ ఎల్ రాజు,తమరాన సత్యనారాయణ,తమరాన వరలక్ష్మి రామకృష్ణ,జక్కాన రాము నాయుడు, చిటికెల శ్రీనివాసరావు,వ ంతిన గంగాధర్,సుర్ల బోడయ్య , దూలం మురళి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాథకవి - తెలుగు సాహిత్యానికి రవి



అక్షర విజేత మాధవదార:: మానవహారం లొ గల భరద్వాజ క్షేత్రంలో అమరావతి విశ్వ సాహితి వారి ఆధ్వర్యంలో సోమవారం సాహిత్య సమ్మేళనం జరిగింది,ఈ సభలో కవి అడబాల సత్యనారాయణ (గోదారోడు) జ్ఞాన పీఠ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ గురించి మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి యైన అతని రచనా వైభవంను తెలియజేశారు, సభాధ్యక్షునిగా ప్రధాన కార్యదర్శి సిహెచ్ చిన సూర్యనారాయణ హాజరవగా, కోశాధికారి పి.యల్.వి.ప్రసాద్ సభను నిర్వహించారు, కథారచయిత, గజల్ కవి చల్లా రాంబాబు గౌరవ అతిథిగా హాజరయ్యారు,ఈ సభలో పి.సెల్వరాజు, కె.వి.రామారావు, డి.యస్.కుమార్,బి.వి.రమణమూర్తి, టి.ఆర్.బాబు.బి.వెంకటేశ్వర్లు, కె.రామారావు, డా.పి.సింహాచలం తదితరులు సమ్మేళనం లో పాల్గొని సభను అలరించారు.

## కుప్పంలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



అక్షర విజేత :కుప్పం పట్టణంలోని సోమవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ భూమి పూజ చేసి రోడ్డు విస్తరణ పను లను ప్రారంభించారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... కుప్పం పట్టణం అభివృద్ధి చేయటం కొరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని ఆయన తెలిపారు. రోడ్డు విస్తరణలో భవనాలు కోల్పోయే యాజమానులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్సీ తెలిపారు. కుప్పం పట్టణంలోని రోడ్డు విస్తరణ ద్వారా కుప్పం అభివృద్ధి చెందుతుందన్నారు.

## వైభవంగా శ్రీ మఠం పీఠాధిపతి ఊరేగింపు

**టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి, శ్రీ మఠం అధికారులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో పూల వర్షం**



అక్షర విజేత మంత్రాలయం : ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్య క్షత్రమెన మంత్రాలయంలో శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులను శ్రీ మఠం అధికారులు, గ్రామస్తులు వైభవంగా ఊరేగించారు. సోమవారం చాతుర్మాస్య దీక్ష విరమణ చేసిన సంధర్బంగా పీఠాధిపతులను మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ శ్రీ మఠం నుండి శ్రీ రామ సర్కిల్ మీదుగా రాఘవేంద్ర సర్కిల్ మీదుగా కొండాపురం వరకు ఊరేగించారు. గత 45 రోజులుగా ఎలాంటి ధార్మిక పర్యటనలు చేయకుండా కేవలం శ్రీ మఠంలో ఉంటూ విశేష పూజలు నిర్వహిస్తూ ప్రవచనాలు భాగవత పారాయణాలను వింటూ ఆధ్యాత్మిక భోధనలు చేస్తూ భక్తులను, శిష్యులకు ఆశిస్సులు అందిస్తూ శ్రీ మఠం అభివృద్ధికి కృషి చేశారు. ఈ నేపథ్యంలో సీమోల్లంఘన కార్యక్రమంలో భాగంగా గ్రామ పొలిమేరలో ఉన్న శ్రీ కొండాపురం ఆంజనేయస్వామిని దర్శించుకొని దీక్ష విరమణ చేశారు. ముందుగా ఆర్యవైశ్య సత్రం వద్ద ప్రత్యేకంగా అలకరించిన వాహనం పై ఆశీనులు కాగా టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి , వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి , సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తుల ఆధ్వర్యంలో పీఠాధిపతి కి పూలమాలలు వేసి శాలువ కప్పి గజమాలతో సన్మానం చేసి పూల వర్షం కురిపిస్తు రాఘవేంద్ర సర్కిల్ వరకు ఊరేగింపు నిర్వహించారు. రాఘవేంద్ర సర్కిల్ నుంచి శ్రీ మఠం వరకు ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించిన ట్రాక్టర్ పై కూర్చుని ఊరేగుతుండగా అడుగడుగునా అధికారులు గ్రామస్తులు శాలువలతో పూలమాలలు వేసి పుష్పాభిషేకం నిర్వహించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయతలతో పలుకరిస్తూ చిరునవ్వులతో అభయ హస్తంతో ఆశిస్సులతో అందిస్తూ పీఠాధిపతులు ముందుకు సాగారు. అనంతరం శ్రీ మఠం ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పీఠాధిపతులకు రూపాయి నాణెములతో తులాభారం చేశారు. ఈ కార్యక్రమం పై పీఠాధిపతులు స్పందించి ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# రైతులకు సబ్సిడీ యూరియా పంపిణీ



అక్షర విజేత కుప్పం : రైతులకు సబ్సిడీ యూరియా పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో జరిగింది. కుప్పం మండలం నడుమూరు పంచాయతీ సచివాలయంలో రైతులకు సబ్సిడీ యూరియాను రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వహక కార్యదర్శి చెక్కునత్తం మణి, సర్పంచ్ సంతోష్, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాధ్, రెస్కో డైరెక్టర్ మురళి, మాజీ ఎంపీటీసి నాగరాజు, పళనిలు పంపిణీ చేశారు. తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు అనేక సంక్షేమ పధకాలు అంది స్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన సాంప్రదాయ విలువిద్యపై దృష్టి సారించండి - శాప్ డైరెక్టర్ జగదీశ్వరి

**వ్యాయామ ఉపాధ్యాయుల ఆత్మీయ సమవేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాప్ డైరెక్టర్ పేరం రవీంద్రనాథ్.**



అక్షర విజేత / బుట్టాయిగూడెం: జంగారెడ్డిగూడెం హైస్కూల్ స్కూల్ గ్రౌండ్ లో కొయ్యలగూడెం జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, పేరం రవీంద్రనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సాంప్రదాయ విలువిద్య అయిన ఆర్చరీపై దృష్టి పెట్టాలని వ్యాయామ ఉపాధ్యాయులను కోరారు . ఆర్చరీకి కావలసిన అన్ని సదుపాయాలను శాప్ అందిస్తుందని ఆమె భరోసా ఇచ్చారు.ప్రతి స్కూల్ లో మైదానాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. గత ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం ద్వారా నాసిరకమైన క్రీడా సామాగ్రి అందించిందని ఆమె ధ్వజమెత్తారు. విద్యార్థులు ఖాళీ సమయంలో ఆటలు ఆడుకోవడానికి కేటాయించాలని జగదీశ్వరి సూచనలు చేశారు.క్రీడలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వ్యాయామ ఉపాధ్యాయులకు మరియు క్రీడాకారులకు హామీ ఇచ్చారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ జగదీశ్వరి మరియు పేరం రవీంద్ర లకు పూలమాల అందించి , శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు డివైఈవో సుధాకర్ , కాకినాడ ఆర్ఐపిఈ జాన్సన్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కృషి క్రమశిక్షణ విజయానికి పునాది

**ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బాలలత**





అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం): విద్యార్థులు తమ ఆసక్తిని లక్ష్యాలను సామర్థ్యాలను గుర్తించి సరైన దారిని ఎంచుకోవాలని కృషి క్రమశిక్షణ ధైర్యం విజయానికి పునాది అని సి ఎస్ బి ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ మల్లవరపు బాలలత విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. తాడేపల్లిగూడెం సిసి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్ కళాశాలలో లెర్న్ ఫ్రమ్ లీడర్ అతిథి ఉపన్యాస కార్యక్రమంలో భాగంగా సరైన మార్గాన్ని ఎలా ఎంచుకోవాలి అనే అంశంపై సోమవారం నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శశి ఇన్స్టిట్యూట్ వైస్ చైర్మన్ మేక నరేంద్ర కృష్ణ మాట్లాడుతూ బాలలత లాంటి గొప్ప వ్యక్తులచే ప్రేరణ పొందిన అనేకమంది సివిల్స్ సాధించారని వారిని పూర్తిగా తీసుకుని విద్యార్థులు సరైన మార్గంలో నడవాలని కోరారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం నాగేంద్రనాథ్, కోఆర్డినేటర్ సల్మాన్ భాషా, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కష్టజీవుల పక్షాన 'అన్నదాత పోరు'

**రేపు తెనాలి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందించేందుకు రైతులు తరలిరావాలి**

**ఉదయం 8.30 గంటలకు "తెనాలి రామలింగేశ్వరరావు పేట %ూ%1 కన్వెన్షన్ హాల్" చేరుకోవాలి**

**మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి సూచన...**



అక్షర విజేత మంగళగిరి: యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను అందజేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో తెనాలిలో చేపట్టనున్న 'అన్నదాత పోరు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి కోరారు.యూరియా కొరతతో అన్నదాతలు పడుతున్న ఇబ్బందులపై మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. సోమవారం తాడేపల్లి జాతీయ రహదారి వద్ద ఉన్న డివిఆర్ కార్యాలయంలో ఇంచార్జ్ వేమారెడ్డి మాట్లాడుతూ. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి టౌన్ మరియు మూడు మండలాల నుంచి రైతులు తెనాలిలోని రామలింగేశ్వరరావు పేట 1 కన్వెన్షన్ వద్దకు మంగళవారం ఉదయం 8.30 గంటలకు చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తెనాలి 1 కన్వెన్షన్ హాల్లో అల్పాహారం తీసుకుని అక్కడి నుంచి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానిక

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలు 324**

**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**



అక్షరవిజేత., ఏలూరు: సంచార జాతుల వారి పిల్లలను విద్యకు దూరంచేయవద్దని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వారి తల్లిదండ్రులకు హితవు పలికారు. ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తో పాటు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ యం.ముక్కంటి,ఏలూరు ఆర్డిఓ యం. అచ్యుత అంబరీష్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకిదేవి, అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజల నుంచి 324 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా సంచారజాతులకు చెందిన పలు కుటుంబాల పిల్లలకు ఆధార్ కల్పించాలని వారిని దత్తత తీసుకున్న వంగాయిగూడెం మున్సిపల్ ఎలిమెంట్రీపాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్ధనపు శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ వారిని కలిసి సంచార జాతుల పిల్లలకు ఆధార్ కార్డులు జారీ చేయాలనీ కోరారు,దీనిపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పందిస్తూ ఆ కుటుంబాల వారి సమస్యలను తెలుసుకుని వారికి అవసరమైన ఆదార్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారి పిల్లలను పాఠశాలకు పంపాలని సూచించారు. పిజిఆర్ఎస్ లో ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవచూపాలని ఆయా శాఖల వారీగా వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. పీజీఆర్ ఎస్ లో ప్రజల నుంచి అందిన అర్జీల పరిష్కార సరళిపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు.పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే సమస్యలకు క్షేత్ర స్థాయిలోనే పరిష్కార మార్గాలు చూపించి అర్జీలు రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు.

**అందిన అర్జీలలో కొన్ని..**

శనివారపుపేటకు చెందిన పరసా వెంకటరత్నం అర్జీనిస్తూ తమ ప్రాంతంలో విద్యుత్ వైర్లు కిందకు వ్రేలాడుతూ పిల్లలకు అందేటట్లు ఉన్నాయని వాటిని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. చింతలపూడి మండలం ప్రగడవరంకు చెందిన ఎన్. నాగేశ్వరరావు అర్జీనిస్తూ తమ భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. టి. నర్సాపురం మండలం బొర్రంపాలెంకు చెందిన్ ముంగర సాయిబాబా అర్జీనిస్తూ ఎర్రకాలువ ప్రాజెక్ట్ వద్ద తమ జీవనం సాగిస్తున్నామని, 2018లో సొసైటీలో తమకు సభ్యత్వం ఉన్నప్పటికీ 2024లో తమ పేరు తొలగించడం జరిగిందన్నారు. మాకు సభ్యత్వం కల్పిస్తూ కొత్త మత్స్యకార సొసైటీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కలిదిండి మండలం కొండంగికి చెందిన కొల్లాటి వెంకటేశ్వరరావు అర్జీనిస్తూ తమ భూమికి పట్టాదారు పాస్ పుస్తకం , 1బి అడంగళ్ లో పేరు నమోదుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెదవేగికి చెందిన బొల్లికొండ శ్రీనివాసరావు అర్జీనిస్తూ మండల కేంద్రంలో పిహెచ్ సికు దానంచేసిన భూమిని అక్రమంగా ఆక్రమించుకున్నవారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. కలిదిండి మండలం గురవాయిపాలెంకు చెందిన ఎస్. దామోదరరావు, తదితర రైతులు అర్జీనిస్తూ తమ భూములను సబ్ డివిజన్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేటు సిబ్బంది పాల్గొన్నారు.

# అవినీతి ఎంఈఓ ఆంజనేయులు ను తక్షణమే సస్పెండ్ చేయాలి

**ఎంఈఓ ను సస్పెండ్ చేయాలంటూ ఎంఈఓ కు లంచాలు ఇవ్వడం కోసం భిక్షాటన చేసిన ఎమ్మిగనూరు విద్యార్థి సంఘ నాయకులు**



అక్షర విజేత ఎమ్మిగనూరు : కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం లో ఉన్నటువంటి గత కొన్ని రోజులుగా విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ప్రతి పాఠశాల ముందు బయటా ఇంచి వినూత్నమైన నిరసనలు తెలుపుతూ ఉన్న మండల విద్యాధికారి ఎంఈఓ ఆంజనేయులు వారికి ఏమాత్రం సంబంధం లేదు అనే విధంగా వ్యవహరించడం జరుగుతుంది కావున ఈరోజు ఎమ్మిగనూరు సోమప్ప సర్కిల్ దగ్గర నుండి వైయస్సార్ సర్కిల్ వరకు బిక్షటన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు శేఖర్ ఆఫ్రిది కృష్ణ కాజా సురేష్ ఉదయ్ రఘునాథ్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండల విద్యాధికారి పని తీరు అవినీతి మయంగా మారిందని ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలల కైతే ఆయన ఒక వెన్నెముకలాగా ప్రైవేట్ పాఠశాలల బాగోగుల కోసమే ప్రభుత్వం నియమించిన విధంగా వారు వ్యవహరించడం జరుగుతుందని అదేవిధంగా ఏ పని జరగాలన్న లంచాలు లేనిదే ఎమ్మార్సీ నుండి బయటికి కూడా కాలు పెట్టినటువంటి పరిస్థితి అని అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలకు తాను అండగా ఉంటూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇచ్చే ముడుపులు తీసుకుంటూ విద్యావ్యవస్థని భ్రష్టు పట్టించడం తగదని ఎవరు ఏమన్నా పర్వాలేదు నాకు డబ్బు కావాలి అనేటటువంటి ధీమాతో డబ్బే పరమావధిగా ఈయన వ్యవహరించడం జరుగుతుంది అందుకుగాను కనీసం విద్యార్థి సంఘాల అయినా లంచం ఇస్తే అయినా ప్రైవేటు పాఠశాల వైపు కన్నెత్తి చూస్తాడేమో అని ఈరోజు పట్టణంలోని వైయస్సార్ సర్కిల్ నందు విద్యార్థి సంఘం నాయకులు భిక్షాటన చేసి ఆ డబ్బులు ఆంజనేయులు గారికి అందిస్తామని ఆ లంచం తీసుకుని అయినా ప్రైవేట్ పాఠశాలలు విసిట్ చేయాలని అదేవిధంగా ప్రైవేటు పాఠశాల విషయాల్లో ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారం ఎలాంటి పర్మిషన్లు ఫైర్ పర్మిషన్ బిల్డింగ్ పర్మిషన్ అర్హత లేనటువంటి టీచర్స్ తో బోధించడం ఇరుకు గదుల్లో మరియు రేకుల షెడ్లలో విద్యార్థులను కూర్చోబెట్టడం విద్యార్థులకు తగినటువంటి బాత్రూంలు లేకపోవడం విద్యార్థులకు ఆడుకోవడానికి ఆట స్థలాలు మరియు బస్సుల వ్యాన్లల్లో విద్యార్థులను పశువుల తరలించడం లాంటివి జరుగుతూ ఉన్న మండల విద్యాధికారి మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం జరుగుతుంది ఇలాంటి విద్యాధికారి ఏ మండలానికి ఉండకూడదు అని వారు అన్నారు విద్యార్థి సంఘాలుగా మేము పలుమార్లు ప్రైవేట్ పాఠశాలలపై కంప్లైంట్ ఎం ఈ ఓ కి చేసిన ఈయన తీరు ప్రైవేట్ పాఠశాలల కె వత్తాసు పలికే విధంగానే ఉందని వారు అన్నారు ఇకనైనా పై విద్యాధికారులు దృష్టి ఉంచి ఎంఈఓ ఆంజనేయులు సస్పెండ్ చేసి విద్యార్థుల జీవితాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు



# ఏయిమ్స్ మంగళగిరిలోని క్లినికల్ మైక్రోబయాలజీ, జనరల్ మెడిసిన్ క్లినికల్ ఫార్మకాలజీ విభాగాల సహకారంతో

**2025 సెప్టెంబర్ 4-7 తేదీలలో జాతీయ వార్షిక సదస్సు 2025ను విజయవంతంగా నిర్వహించింది.**

**డాక్టర్ అతుల్ గోయెల్, మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ ప్రొఫెసర్ ఆఫ్ ఎక్సలెన్స్, న్యూఢిల్లీ**

**డాక్టర్ అహంతెం సంత సింగ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీఈఓ, ఏయిమ్స్ మంగళగిరి**

**డాక్టర్ సరితా మహాపాత్ర, అధ్యక్షురాలు,(స్ఏపిఐ)**

**డాక్టర్ సుమిత్ రాయ్, ఉపాధ్యక్షుడు,(స్ఏపిఐ)**

**డాక్టర్ పి.కె. పాండా, జనరల్ సెక్రటరీ,(స్ఏపిఐ)**

**దేబబ్రత దాష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ**

**డాక్టర్ డి. రామమోహన్, డీన్, ఎయిమ్స్ మంగళగిరి**





అక్షర విజేత మంగళగిరి: ఏయిమ్స్ మంగళగిరి ఏస్.పిఐసిఓన్ 2025 కు ఆతిథ్యం ఇస్తుంది: దేశవ్యాప్తంగా యాంటీమైక్రోబయల్ స్టీవార్డ్‌షిప్ కోసం "ఏయిమ్స్ మంగళగిరి డిక్లరేషన్" విడుదల. సొసైటీ ఫర్ యాంటీమైక్రోబయల్ స్టీవార్డ్‌షిప్ ప్రాక్టీసెస్ ఇన్ ఇండియా స్ఏస్.పి ఈ కార్యక్రమంలో సెప్టెంబర్ 4న ఏయిమ్స్ మంగళగిరిలో ఎనిమిది ప్రీ-కాన్ఫరెన్స్ వర్క్‌షాప్‌లు జరిగాయి, ఆ తర్వాత విజయవాడలోని హోటల్ నోవోటెల్‌లో "ఏఎంఆర్ అవగాహనను నిర్ధారించడం" అనే థీమ్‌తో 3 రోజుల సమావేశం జరిగింది.భారతదేశం ఇప్పటికీ అంటు వ్యాధుల భారాన్ని ఎదుర్కొంటోంది, దాని ఉష్ణమండల వాతావరణం, పరిశుభ్రత గురించిన అపోహలు మరియు వన్ హెల్త్ విధానానికి సవాళ్లు దీనికి కారణం. దుర్వినియోగం మరియు ఓవర్-ది-కౌంటర్ (ఓటీసీ) లభ్యత కారణంగా సాధారణ యాంటీమైక్రోబయల్ ఏజెంట్లకు నిరోధక బ్యాక్టీరియా వల్ల ఇప్పుడు అనేక ఇన్ఫెక్షన్లు సంభవిస్తున్నాయి. యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) యొక్క ఈ పెరుగుతున్న సంక్షోభం ఆసుపత్రి మరియు కమ్యూనిటీ-ఆర్జిత ఇన్ఫెక్షన్ల నుండి గణనీయమైన అనారోగ్యం మరియు మరణాలకు దోహదం చేస్తుంది.ఈ ముప్పును ఎదుర్కోవడానికి, ఆస్పిఐకాన్ 2025 జాతీయ నిపుణులతో కూడిన కఠినమైన డెల్ఫీ నమూనా ద్వారా అభివృద్ధి చేయబడిన 42-పాయింట్ల ఇంటిగ్రేటెడ్ యాంటీమైక్రోబయల్ స్టీవార్డ్‌షిప్ (ఐఏఎస్) ప్రాక్టీస్ గైడెన్స్ అనే మైలురాయి ఏయిమ్స్ మంగళగిరి డిక్లరేషన్‌ను విడుదల చేసింది.డాక్టర్ నటరాజ్, మెడికల్ సూపరింటెండెంట్, ఏయిమ్స్ మంగళగిరి ది మంగళగిరి డిక్లరేషన్ లేస్ ది ఫౌండేషన్ ఫర్ మేకింగ్ యాంటీమైక్రోబయల్ స్టీవార్డ్‌షిప్ తప్పనిసరి అక్రిడిటేషన్ అవసరం భారతదేశంలోని అన్ని ఆసుపత్రులకు. హాస్పిటల్ స్టీవార్డ్‌షిప్ పద్ధతుల కోసం జాతీయ అక్రిడిటేషన్ ప్రామాణిక పత్రంగా డిక్లరేషన్‌ను స్వీకరించడానికి క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (%ుజ×%)తో కలిసి పనిచేయాలని శాస్త్ర ప్రణాళికలు ప్రకటించింది. ఏస్ పిఐసిఓన్ 2025 మూడు రోజుల పాటు జరిగిన ప్లీనరీ ఉపన్యాసాలు, సింపోసియా, ఇంటరాక్టివ్ కేస్ చర్చలు, పోస్టర్ సెషన్‌లు మరియు ప్రదర్శనల కోసం 400 మందికి పైగా ప్రతినిధులు మరియు 100 మంది వక్తలను ఒకచోట చేర్చింది. ఈ సమావేశంలో సెప్టెంబర్ 4న ఏయిమ్స్ మంగళగిరిలో ఎనిమిది ప్రీ-కాన్ఫరెన్స్ వర్క్‌షాప్‌లు జరిగాయి.గ్రామీణ ఆసుపత్రుల కోసం వేగవంతమైన రోగ నిర్ధారణ, డిజిటల్ ఆడిట్ ప్లాట్‌ఫారమ్‌లు, యాంటీమైక్రోబయల్ ఫార్మకోకైనటిక్స్ మరియు స్టీవార్డ్‌షిప్ వ్యూహాలపై సెషన్‌లు. జాతీయ ప్రతిఘటన నిఘా డేటా ప్రదర్శనలు మరియు విద్యార్థుల నేతృత్వంలోపోస్టర్.గ్యాలరీలు.అత్యాధునిక రోగ నిర్ధారణ మరియు స్టీవార్డ్‌షిప్ సాంకేతికతల ప్రదర్శనలు ఏస్పిఐసిఓన్ 2025 ఇంటర్ డిసిప్లినరీ యొక్క ప్రాముఖ్యతనుపునరుద్ఘాటించింది ఏమర్ ను పరిష్కరించడంలో సహకారం, అవగాహనను కార్యరూపంలోకి అనువదించడం మరియు దేశవ్యాప్తంగా స్టీవార్డ్‌షిప్ ఆవిష్కరణలకు ఒక ప్రమాణాన్ని ఏర్పాటు చేయడం.

# పేట అనధిక లేఅవుట్ లలో రూ.3 కోట్ల ల్యాండ్ కన్వర్షన్ టాక్స్ ఎగవేత


**కొనుగోలుదారుల నెత్తిన ల్యాండ్ టాక్స్ బండ**

**అనధికార లే అవుట్లతో**

**అడ్డుగా బుక్కైన ప్లాట్ల కొనుగోలుదారులు**

**వ్యవసాయ భూముల్లో అడ్డగోలుగా 107 వరకు అక్రమ లేఅవుట్లు**


**10వేల మంది ప్లాట్ల కొనుగోలుదారుల నెత్తిన శఠగోపం పెట్టిన రియల్టర్లుజి**





అక్షర విజేత నక్కపల్లి,పాయకరావుపేట : పట్టణ పరిసర ప్రాంతం సహా మండలంలోని పలు గ్రామాల్లో వేసిన అనధికార లే అవుట్ లలో సంబంధిత రియలర్లు సుమారు రూ.3 కోట్ల మేర ల్యాండ్ కన్వర్షన్ టాక్స్ ఎగవేసినట్లు తెలుస్తోంది. వాళ్లు వేసిన మాస్టర్ ప్లాన్ లో భాగంగా తమ రాజకీయ పలుకుబడిని వినియోగించి ఎటువంటి ల్యాండ్ కన్వర్షన్ టాక్స్ చెల్లించకుండా పంచాయతీ ద్వారా తమ తమ లేఅవుట్లకు దొడ్డి దారిన అనుమతులు పొందినట్టు తెలుస్తుంది.

కనీసం వ్యవసాయ భూమి నుంచి వ్యవసాయేతర భూమిక మార్చే ముందు అప్పుడున్న భూమి మార్కెట్ విలువపై 10 శాతం మేర ల్యాండ్ కన్వర్షన్ (నాలా టాక్స్) రియల్టర్లు చెల్లించవలసి ఉంది. అయితే అందుకు భిన్నంగా అసలు ల్యాండ్ కన్వర్షన్ టాక్స్ అనేదే తమ డిక్షనరీలో లేదన్నట్లుగా భావించిన రియల్ బూమ్ దాదాలు తమ అత్యున్నత రాజకీయ పలుకుబడితో పంచాయతీని బూచిగా చూపించి అడ్డుగోలు అనుమతులతో లేఅవుట్లు వేసినట్లు చెబుతున్నారు. 2005 సంవత్సరం నుంచి స్థానికంగా గ్రామ పట్టణ ప్రాంతాల్లో వేసే లేఅవుట్ లకు పంచాయతీ అనుమతులు ఇవ్వరాదని అప్పట్లో కూడా సంబంధిత పంచాయతీలకు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే రియల్టర్ల నుంచి వచ్చే వత్తుడులలో భాగంగా ఆయా పంచాయతీలు రియల్టర్ల నుంచి వచ్చే లేఔట్ల కు సంబంధించి రియల్ వ్యాపారి నుంచి తగిన మేర పైకం అందిన తర్వాత ఆ ఫైళ్లను పదిలంగా తీసుకుని కనీసం లే అవుట్ సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రతులపై కూడా పంచాయతీ సెక్రెటరీ సంతకాలు చేయకుండా ఓ మూలన పడి వస్తున్నట్లు సమాచారం.



రియల్టర్లు అయ్యా పంచాయితీ పరిపాలనా అధికారులకు ఆమ్యామ్యాలు చెల్లించిన వెంటనే ఫైళ్లపై సంతకాలు అయిపోయయినట్లుగా భావించిన మీదట తమకు పంచాయతీ అనుమతులు వచ్చేసినట్లు కొనుగోలుదారులకు కట్టు కథలు వల్లించడం ద్వారా అందులో ఉన్న ప్లాట్లన్నీ అమ్మేసుకోవడం పరిపాటి అయింది. ఈ తతంగంలో భాగంగా ప్లాట్లన్ని అమ్ముకొని రియల్టర్లు పెట్టే బేడ సర్దుకొని ఈసరికే తమ తమ గూటికి చేరిపోయినట్టు వినికిడి.ఇదే నిజమైతే కొనుగోలుదారులు పూర్తిగా నట్టేట మునిగినట్లుగానే గుసగుసలు వినిపిస్తున్నాయి. అనధికార లే అవుట్లతో అడ్డుగా బుక్కైన ప్లాట్ల కొనుగోలుదారులు లబో దిబోమంటున్నట్లు తెలుస్తోంది. పక్కాగా అప్పటి వరకు పంటలు పండే వ్యవసాయ భూముల్లో ఇటువంటి ల్యాండ్ కన్వర్షన్ ఉడా అనుమతులు లేకుండా అడ్డగోలుగా 107 వరకు అక్రమ లేఅవుట్ల ద్వారా సుమారు 10వేల మంది ప్లాట్ల కొనుగోలుదారుల నెత్తిన రియల్టర్లు శఠగోపం పెట్టినట్లుగా ఆనోట ఈ నోట వినిపిస్తోంది. పట్టణంలో అక్రమ లేఅవుట్లు వేసి 15 ఏళ్లు కావస్తున్నా, ల్యాండ్ కన్వర్షన్ చెల్లించకపోవడం వలన ఆ ఫ్లాట్లు ఇంకా వ్యవసాయ భూమిగానే కొనసాగుతున్న వైనాన్ని కొనుగోలుదారులు జీర్ణించుకోలేకపోతున్నారు.లే అవుట్ ప్రాంగణంలో కనీస వసతులు కూడా లేకపోవడంతో అడ్డదారుల్లో వేసిన లే అవుట్లన్నీ కళాహీనంగా దర్శనమిస్తున్నట్లు అభాగ్య కొనుగోలుదారులు వాపోతున్నారు. అయితే రియల్టర్లు మాత్రం లేఅవుట్ నిబంధనలకు నీళ్లు వదిలి రాజకీయ పలుకుబడితో విద్యుత్తు లైన్లను బూచిగా చూపించి ప్లాట్లను హాట్ హాట్ గా అమ్ముకొని సొమ్ము చేసుకున్నట్లు చెబుతున్నారు.ఉమ్మడి విశాఖ జిల్లాలోని పలు గ్రామాలను 2005 సంవత్సరంలోనే ఉడాలో విలీనం చేసిన విషయం తెలిసిందే. గృహాలు సహ పరిశ్రమల ప్లాన్ ల అనుమతుల కోసం అప్పటి జిల్లా కేంద్రం విశాఖ నగరం నుంచి ప్రస్తుత అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేట వరకు గల జాతీయ రహదారిని ఆనుకుని ఇరువైపులా ఉన్న గ్రామాలను ఉడాలో విలీనం చేశారు. పాయకరావుపేట మండలంలో ఏడు గ్రామాలలో సుమారు 300 ఎకరాలలో 103 వరకు అనధికార లేఅవుట్లు గుర్తించారు. ఇందులో పేట పట్టణంలో 60,అరట్ల కోటలో 12,నామవరం లో 9, పిఎల్ పురంలో మరో 16, శ్రీరాంపురం, పెద్ద రామభద్రపురంలో 6 అనధికార లేఅవుట్లను గుర్తించినట్లు తెలిపారు. లేఅవుట్ల ఏర్పాటుకు ఉడా నియమ నిబంధన ప్రకారం ఏదేని వ్యవసాయ భూములో కొత్తగా లే అవుట్ వేయాలనుకుంటే ముందుగా తమ భూమిని ప్రభుత్వ సర్వేలతో సర్వే చేయించుకొన్న తర్వాత రెవెన్యూ కార్యాలయం నుంచి ధ్రువీకరి పత్రం తీసుకోవాలి

లే అవుట్ వేయాలనుకున్న భూమికి రిజిస్ట్రేషన్ సహా సంబంధిత లింకు డాక్యుమెంట్ విధిగా ఉండాలి సదురు భూమికి తాజాగా రైతు వారి పాస్ పుస్తకం, యాజమాన్య హక్కు పత్రం ( 1-బి),సాగు పత్రం (అడంగల్), ఆ భూమికి ఫీల్డ్ మ్యాప్ బుక్ (ఎఫ్ఎంబి), తొలిత ఆ భూమికి ఎవరి పేరుతో రికార్డు నమోదయిందో ఆ రైతు పేరున గల సెటిల్మెంట్ ఫెయిర్ అడంగల్ (ఎస్ఎఫ్ఏ) బూమ్ రికార్డులు విధిగా ఉండాలి. అలాగే వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చాలనుకున్నప్పుడు ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ల్యాండ్ (కన్వర్షన్ ఫర్ నాన్ అగ్రికల్చర్ పర్పస్)2006 సెక్షన్ 3ప్రకారం ముందుగా ఆర్డిఓ కు దరఖాస్తు చేసుకోవాలి.నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ (ఎన్ఏఎల్ఏ) కన్వర్షన్ రుసుము చెల్లింపు కోసం ల్యాండ్ కన్వర్షన్ , 2006 సెక్షన్ 4 ప్రకారంఆర్డిఓ నుంచి అనుమతులు పొందిన మీదట ఎకరం భూమికిఆరోజు నాటికి ఉన్న మార్కెట్ విలువకు 10 శాతం రుసుం చెల్లించి సంబంధిత ప్రాంత ఆర్డిఓతో ధ్రువీకరణ పత్రం పొందాలి. వీటితోపాటు ప్రధానంగా లే అవుట్ ఏరియా కు సంబంధించి లైసెన్సుడ్ ఇంజనీర్ ధ్రువీకరించబడిన లేఅవుట్ బ్లూప్రింట్ ప్రతులు సహా పైన పేర్కొన్న డాక్యుమెంట్లన్నిటిని తీసుకుని ఉడా కార్యాలయానికి సమర్పించాలి.ఉడా ఇంజనీరింగ్ అధికారులు లేఅవుట్ ను పరిశీలించిన మీదట ప్రభుత్వానికి నామమాత్రం ఫీజు చెల్లించిన తర్వాత ఆ లే అవుట్ కు ఉడా అనుమతులు సునాయాసంగా లభిస్తాయి.అందుకు విరుద్ధంగా లేఔట్ వేయడానికి కనీస నిబంధనలు సహా ప్రభుత్వానికి ఎటువంటి రుసుము చెల్లించకుండా రియల్టర్లు కేవలం భూమి డాక్యుమెంటు, లే అవుట్ బ్లూప్రింట్ ప్రతులను సంబంధిత పంచాయతీ కార్యాలయానికి అప్పగించిన వెంటనే అవుట్ లో ప్లాట్లు అమ్మకు మొదలు పెట్టడం గమనార్హం. ఈ విధంగా రియల్టలులాభాల కుంటి సాకుతో కొనుగోలుదారులను ఏదో విధంగా తమ వలలో వేసుకొని అడ్డుగా బుక్ చేస్తున్న వైనం ఇక్కడ సర్వ సాధారణమైపోయిందన్నది పబ్లిక్ టాక్.అనధికార లే అవుట్లతో ఈ దిక్కు తోచని స్థితిలో కొనుగోలుదార్లు కొట్టుమిట్టాడుతున్నారు. దీనిపై సంబంధిత విభాగాల అధికార యంత్రాంగం స్పందించి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడికి నాలుగు వంతుల లాభాలు ఆర్జించిన రియాల్టర్ల నుంచి ల్యాండ్ కన్వర్షన్ రుసుము వసూలు చేయాలని బాధిత ప్లాట్ల కొనుగోలుదారులు కోరుతున్నారు. జిల్లా పంచాయతీ అధికారి సందీప్ వివరణ దీనిపై జిల్లా పంచాయతీ అధికారి వై సందీప్ ను ఆంధ్రప్రభ వివరణ కోరగా ఆయన తీవ్రంగా స్పందించారు. ముందుగా ఏఏ గ్రామాలలో ఎన్ని అనధికార లేఅవుట్లు ఉన్నాయని దానిమీద డేటా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనధికార లేఔట్లకుల్యాండ్ కన్వర్షన్ రుసుము చెల్లింపు విషయమై రెవెన్యూ, పంచాయతీరాజ్, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ సహా విఎంఆర్డిఏ సమగ్ర సమావేశం నిర్వహించిన నిర్వహించిన మీదట అనధికార లేఔట్లకు ల్యాండ్ కన్వర్షన్ చెల్లింపులపై చర్యలు తీసుకుంటామని డిపిఓ సందీప్ తెలిపారు.

# ఏ కంపెనీ షేర్లు కొంటే లాభం? రెండు కంపెనీల అమ్మకాలు, ఫ్యూచర్ ప్లాన్స్ ఇవే

భారతదేశం ద్విచక్ర వాహన మార్కెట్ ప్రపంచంలోనే అతిపెద్దది, 2 కోట్ల యూనిట్లు అమ్ముడయ్యాయి. ఈవీ రంగంలో ఓలా, అథర్ ఎనర్జీ కంపెనీల పోటీ తీవ్రంగా ఉంది. ఈ రెండు కంపెనీల వృద్ధి ప్రణాళికలు, ఆర్థిక పనితీరు, మార్కెట్ వాటా, భవిష్యత్తు అవకాశాలను ఈ వ్యాసం విశ్లేషిస్తుంది.భారతదేశ ద్విచక్ర వాహన మార్కెట్ ప్రపంచంలోనే అతిపెద్దది. కేవలం %ఖీ%25లోనే 2 కోట్ల యూనిట్లు అమ్ముడయ్యాయి. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు (%జు2ఔ%) కూడా దానిలో తమను తాము స్థాపించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. ప్రస్తుతం ఈ విభాగం ప్రారంభ దశలో ఉంది. కానీ దాని వేగం విపరీతంగా పెరుగుతోంది. రేసులో ముందుకు సాగడానికి వంటి ప్రముఖ ఈవీ కంపెనీలు పోటీ పడుతున్నాయి. మరి ఈ కంపెనీల్లో పెట్టుబడి పెట్టేందుకు ఆలోచిస్తుంటే.. ఇద్దరిలో ఎవరి వృద్ధి ప్రణాళిక బలంగా ఉంది, ఎవరు మంచి రాబడిని ఇవ్వగలరు అనే విషయాలను తెలుసుకోండి..ఓఎల్ఏఓలా ఎలక్ట్రిక్ 2017లో ప్రారంభమైంది. ఇది ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ సెల్ ఉత్పత్తి, ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను తయారు చేస్తుంది. భారత్‌లో ఎలక్ట్రిక్ మొబిలిటీని ప్రోత్సహించడమే కంపెనీ లక్ష్యం. అందువల్ల కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాల కోసం పూర్తి పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి ప్రయత్నిస్తోంది. కంపెనీ నిలువు ఏకీకరణ వ్యూహాన్ని అవలంభించింది, అంటే ఇది తయారీ నుండి కస్టమర్ డెలివరీ వరకు ప్రతిదీ నియంత్రిస్తుంది.కంపెనీ ప్రత్యేకతఓలా 4,000 కంటే ఎక్కువ టచ్‌పాయింట్లు, 3,200 కంపెనీ స్టోర్‌లతో డైరెక్ట్-టు-కస్టమర్ మోడల్‌ను అనుసరిస్తోంది. దీని ప్రధాన ఆదాయ వనరు ఎలక్ట్రిక్ స్కూటర్ అమ్మకాలు, కానీ కంపెనీ %వీశీజమూా%ం సాఫ్ట్‌వేర్ సబ్‌స్క్రిప్షన్‌లు (70 శాతం వ్యాప్తి, త్వరలో 80-85 శాతం ఉంటుందని అంచనా), విడిభాగాలు, ఉపకరణాలు, సేవలు, %ూూ×% పథకం కింద ప్రభుత్వ ప్రోత్సాహకాల నుండి కూడా సంపాదిస్తోంది.వృద్ధి ప్రణాళికఈక్విటీ మాస్టర్స్ నివేదిక ప్రకారం.. ఓలా 26 లో 3.25-3.75 లక్షల వాహనాలను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో కొత్త రోడ్‌స్టర్ మోటార్‌సైకిల్ సిరీస్ 15-20 శాతం దోహదపడుతుంది. కంపెనీ స్కూటర్లను దాటి ముందుకు సాగుతోంది, గిగ్, గిగ్ం, %%, త్రీ-వీలర్ ప్లాట్‌ఫామ్‌లపై పనిచేస్తోంది. సర్వీస్ టర్న్‌రౌండ్ సమయాన్ని 1 రోజుకు తీసుకురావడం, ఆటో విభాగంలో సానుకూల %జుదీ×ుణూ%ని సాధించడం లక్ష్యం. కంపెనీ టైర్-2, టైర్-3 నగరాల్లో బలమైన ఉనికిని ఏర్పరచుకోవడానికి ప్రయత్నిస్తోంది.అథర్ ఎనర్జీ లిమిటెడ్ఇక ఏథర్ ఎనర్జీ గురించి మాట్లాడుకుంటే.. 2013లో ఈ కంపెనీని స్థాపించారు. ఇది స్మార్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్లు, బ్యాటరీ ప్యాక్‌లు, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఏథర్ ??గ్రిడ్), సాఫ్ట్‌వేర్‌లను డిజైన్ చేస్తుంది. అభివృద్ధి చేస్తుంది, ఉత్పత్తి చేస్తుంది. కంపెనీ బ్యాటరీ ప్యాక్‌లు, ఏథర్‌స్టాక్ సాఫ్ట్‌వేర్‌లను స్వయంగా డిజైన్ చేస్తుంది, కానీ తయారీని అవుట్‌సోర్సింగ్ చేయడం ద్వారా మూలధన ఖర్చులను తక్కువగా ఉంచుతుంది.కంపెనీ బలంఏథర్ ఎనర్జీ ఆదాయంలో 90 శాతం ఎలక్ట్రిక్ స్కూటర్ అమ్మకాల నుండి (ప్రీమియం 450 సిరీస్, కుటుంబ-ఆధారిత రిజ్టా) వస్తుంది, అయితే 10 శాతం అధిక-




మార్జిన్ ఉపకరణాలు, సాఫ్ట్‌వేర్ సబ్‌స్క్రిప్షన్‌ల నుండి వస్తుంది. ఏప్రిల్ 2024లో ప్రారంభించబడిన రిజ్టా, నెలవారీ అమ్మకాలలో 60 శాతం వాటాను కలిగి ఉంది, దీనితో ఏథర్ జాతీయంగా నాల్గవ స్థానంలో, దక్షిణ భారతదేశంలో మొదటి స్థానంలో నిలిచింది. ఇది సబ్‌స్క్రిప్షన్ ప్యాక్‌లలో ఓవర్-ది-ఎయిర్ అప్‌డేట్‌లు, రియల్-టైమ్ డయాగ్నస్టిక్స్, మొబైల్ ఇంటిగ్రేషన్‌ను అందించే %ూస్త్రవతీఖ్ఖుఎ%ని సాఫ్ట్‌వేర్‌ను కలిగి ఉంది. ఇది మూలధన-సమర్థవంతమైన నమూనాపై పనిచేస్తుంది, ఇది అవుట్‌సోర్సింగ్ కారణంగా ఖర్చులను తగ్గిస్తుంది.వృద్ధి ప్రణాళిక మార్చి 2027 నాటికి ఛత్రపతి శంభాజీనగర్‌లోని దాని తయారీ యూనిట్‌ను సంవత్సరానికి 5 లక్షల యూనిట్లకు (1 మిలియన్‌కు విస్తరించవచ్చు) విస్తరిస్తుంది. ఇది %ఖూా% నిధుల నుండి రూ.750 కోట్లను %=డణ%లో పెట్టుబడి పెడుతుంది, దీనిలో 731 మంది ఉద్యోగులు (కార్మిక శక్తిలో 46 శాతం) పని చేస్తారు. దీనితో పాటు ఇది %జుూ% ప్లాట్‌ఫామ్ (సరసమైన మోడల్‌లు), జెనిత్ ప్లాట్‌ఫామ్ (మోటార్ సైకిళ్లు)పై పనిచేస్తోంది. ఈ కంపెనీ భారత్, నేపాల్, శ్రీలంక అంతటా విస్తరించి ఉన్న 265 అనుభవ కేంద్రాల నుండి 375 కు విస్తరిస్తోంది. ఏథర్ గ్రిడ్ తన ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది, ఇప్పటివరకు 314 నగరాల్లో 3,562 టచ్‌పాయింట్‌లకు చేరుకుంది.ఆర్థిక ట్రాక్‌లో ఎవరు ముందున్నారు?ఓలా ఎలక్ట్రిక్: %ూ%1 స్కూటర్ డెలివరీలు పెరగడం వల్ల ఆదాయ వృద్ధి జరిగింది, కానీ పోటీ ధర, విలువ-ధర మోడళ్లకు మారడం వల్ల తగ్గింది. అయితే ప్రోత్సాహకాలు, బ్యాటరీ ఉత్పత్తి కారణంగా మార్జిన్లు మెరుగుపడతాయని భావిస్తున్నారు.ఏథర్ ఎనర్జీ: , రిజ్టా లాంచ్ కారణంగా అమ్మకాలు పెరిగాయి. సబ్సిడీ స్థోమతను పెంచింది, కానీ సబ్సిడీ తగ్గింపు దాని ధరలను ప్రభావితం చేసింది. అయితే పంపిణీ నెట్‌వర్క్ విస్తరణ మార్కెట్ పరిధిని బలోపేతం చేసింది.స్టాక్స్ పనితీరు షేర్ల ప్రస్తుత ధర రూ.491. ఇది ఒక నెలలో 24 శాతానికి పైగా పెరిగింది. ఇది ఒక సంవత్సరంలో 50 శాతం వరకు రాబడిని ఇచ్చింది. షేర్ల ప్రస్తుత ధర రూ.59.90. ఇది ఒక నెలలో 45 శాతానికి పైగా పెరిగింది. అయితే ఈ సంవత్సరం

# దంత్ కాంతి నుంచి అలోవెరా జెల్ వరకు.. పతంజలి వ్యాపారం ఎంత పెద్దదో తెలుసా..?

పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ గత ఐదు సంవత్సరాలలో తన పెట్టుబడిదారులకు దాదాపు 72 శాతం రాబడిని ఇచ్చింది. ఈ కంపెనీ ప్రస్తుతం %ఖీవీజ+ (ఖ్ఘర్-వీశీజఱఅస్త్ర జశీఅంబఎవతీ +శీశీం%) రంగంలో తన ఉనికిని క్రమంగా మరింత బలోపేతం చేసుకుంటోంది. దంత్ కాంతి నుంచి అలోవెరా జెల్ వరకు పతంజలి వ్యాపారం ఎలా విస్తరించింది.. ఆదాయం ఎంత పెరిగింది అనేది తెలుసుకోండి..దేశంలోని ప్రసిద్ధ %ఖీవీజ+% కంపెనీ పతంజలి వ్యాపారం దేశంలో నానాటికీ పెరుగుతోంది. బాబా రామ్‌దేవ్ కంపెనీ పతంజలి ఫుడ్స్ %వీవీజ% రంగంలో తనకంటూ ఒక గుర్తింపును సంపాదించుకుంది. ఈ కంపెనీ ప్రస్తుతం దంత్ కాంతి, అలోవెరా, వ్యవసాయ ఉత్పత్తులు.. అలాగే తినదగిన నూనెలో వ్యాపారం చేస్తుంది. ఈ కంపెనీ వ్యాపారం ఎన్ని కోట్ల విలువైనదో ఈ కథనంలో తెలుసుకోండి..పతంజలి ఫుడ్ లిమిటెడ్ కంపెనీ ప్రస్తుతం షేర్ మార్కెట్లో లిస్ట్ చేయబడింది. ఈ కంపెనీ లిస్ట్ అయినప్పటి నుండి, ఇది పెట్టుబడిదారులకు మంచి లాభాలను ఆర్జించింది. గత ఐదు సంవత్సరాల గురించి మనం మాట్లాడుకుంటే.. పతంజలి ఫుడ్ లిమిటెడ్ షేర్లు పెట్టుబడిదారులకు దాదాపు 72 శాతం గొప్ప రాబడిని ఇచ్చాయి. 5 సంవత్సరాల క్రితం కంపెనీ షేర్లు రూ.1040 వద్ద ఉండగా.. నేడు అది దాదాపు రూ.743.90 పెరిగి రూ.1,784కి చేరుకుంది.కంపెనీ వ్యాపారం..పతంజలి ఫుడ్ లిమిటెడ్ %ఖీవీజ+% రంగానికి చెందిన ప్రసిద్ధ కంపెనీలతో పోటీ పడుతోంది. గత ఐదు సంవత్సరాలలో ఇది మంచి వృద్ధిని సాధించింది. ఇది పెట్టుబడిదారులకు గొప్ప లాభాలను ఆర్జించింది. ప్రస్తుతం, %దీూజు%లో కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 64,758 కోట్లుగా ఉంది.పతంజలి ఆహార పదార్థాలలో తినదగిన నూనె ప్రత్యేకమైనది..2024 ఆర్థిక సంవత్సరంలో, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ అత్యధిక ఆదాయం ఆర్జించింది.. అంటే దాదాపు 70% పెరిగింది.. తినదగిన నూనెల విభాగం నుంచి అత్యధికంగా వచ్చింది. కంపెనీ ఆహారం, ఇతర %ఖీవీజ+% ఉత్పత్తులు దాదాపు 30% ఆదాయ వాటాను కలిగి ఉన్నాయి. పతంజలి ఫుడ్స్ ఒక భారతీయ %ఖీవీజ+% కంపెనీ, ఇది భారతదేశంలో వినియోగదారు ఉత్పత్తులు.. తినదగిన నూనెలను తయారు చేస్తుంది. ప్రత్యేక విషయం ఏమిటంటే పతంజలి ఉత్పత్తులకు డిమాండ్ నిరంతరం పెరుగుతోంది.. దీని కారణంగా




కంపెనీ ఆదాయం.. లాభం కూడా వేగంగా పెరుగుతోంది.పతంజలి ఏయే ఉత్పత్తులను విక్రయిస్తుందంటే..పతంజలి ఆహార ఉత్పత్తులు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు, ఆయుర్వేద ఔషధాలను విక్రయిస్తుంది. ఆహార ఉత్పత్తులలో నెయ్యి, పిండి, పప్పులు, నూడుల్స్, బిస్కెట్లు.. ఇప్పుడు గులాబ్ జామున్, రసగుల్లా వంటి తీపి పదార్థాలు కూడా ఉన్నాయి. వ్యక్తిగత సంరక్షణలో షాంపూ, టూత్‌పేస్ట్, సబ్బు, నూనె మొదలైనవి ఉన్నాయి. దీనితో పాటు, పతంజలి ఆయుర్వేద ఔషధాలను కూడా తయారు చేస్తుంది.. వీటి గురించి కంపెనీ అనేక వ్యాధులను నయం చేయగలదని పేర్కొంది. పతంజలికి దేశవ్యాప్తంగా 47,000 కంటే ఎక్కువ రిటైల్ దుకాణాలు, 3,500 పంపిణీదారులు.. 18 రాష్ట్రాలలో అనేక గిడ్డంగులు ఉన్నాయి.

# కష్టపడ్డా కనికరం లేదా....

**పార్టీకోసం పనిచేయలేదా...?**

**ఫ్యాక్షన్ ప్రాంతంలో అండగా ఉన్నా ...ఆదరించేవారేరి**

**నామినేటెడ్ పదవుల్లో ఆ మండలాలకు న్యాయం ఏది...**

అనంతపురం/యల్లనూరు,**సెప్టెంబర్ 08 నేషనలిస్ట్ హబ్ న్యూస్ :** నాడు మీసం మేలేసిన నేతలు.... నేడు కాలం గడుపుతూ నిర్జీవంగా ఉండాల్సిన దుస్థితి. ప్రతి నేత ఈ మండలాల నాయకులను తమ స్వ ప్రయోజనాలకు వాడుకున్నారే తప్ప అండగా నిలిచిన దాఖలాలు లేవనే చెప్పాలి. యల్లనూరు, పుట్లూరు అంటే ఫ్యాక్షన్ ముద్ర వేసుకున్న మండలాలు. ఈ మండలంలో పెద్దపెద్ద నేతల మధ్య పార్టీకి అండగా నిలవడం అంటే కత్తి మీద సామలాంటిదే. మరీ ముఖ్యంగా చెప్పాలంటే యల్లనూరు మండలంలో టిడిపి నాయకుల పరిస్థితి వేరు. అటువంటి ఈ మండలంలో ప్రస్తుతం నాయకులు చేవలేని వారిగా ఉండిపోయారన్న చర్చ సాగుతోంది. కష్ట పడ్డ వారికి పార్టీ కట్టపెడుతున్న నామినేటెడ్ పదవులలో ఈ రెండు మండలాల నాయకుల పై ఎమ్మెల్యే సవతి ప్రేమ చూపిస్తున్నారన్న చర్చ లేకపోలేదు. కష్ట పడ్డవారికే పదవులు అన్న మాటలకన్న నేతల ఆశీర్వాదం...లక్ష్మీ కటాక్షం ఉన్నవారికే పదవులు అంటూ పలువురు ఆ పార్టీ నేతలే విమర్శలకు దిగుతుండడం విశేషం.

## కమిటీ వేసినా...?

పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులను ఇచ్చి గుర్తింపు ఇవ్వాలన్నది పార్టీ అధిష్టాన నిర్ణయం. నియోజకవర్గాల ఎమ్మెల్యేలు వారి వారి అనుచర వర్గానికి అధిక మొత్తంలో పదులను కట్టబెడుతుండటంతో అధిష్టానం జిల్లాకు రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసి కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలో అనంత పార్లమెంటరీ సమావేశాన్ని నిర్వహించారని, సభ ప్రారంభంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యేలు పార్టీ పదవుల కోసం కొందరిని గుర్తించారని, ఇంకా ఎవరైనా ఆశావాహులు ఉంటే తమకు వినతి పత్రాన్ని ఇవ్వాలని సూచించారంట, సమావేశం ముగింపు అనంతరం తమ తమ ఎమ్మెల్యేలకే వినతి పత్రాన్ని ఇవ్వాలని తెలపడంతో ఆశావహ కార్యకర్తలు నిస్సహాయతతో ఇక న్యాయం జరిగినట్లే అంటూ వెను తిరిగి వెళ్లిపోయినట్లు సమాచారం. దీంతో యధారాజా తదా ప్రజా అన్నట్లు ఎమ్మెల్యేలకె బలం చేకూరినట్లు అయ్యింది.

## నియోజక వర్గావ్యాప్తంగా చూస్తే.....

సింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా ఆరు మండలాలు ఉండగా ఇందులో అత్యంత సమస్యాత్మకమైన మండలాలు యల్లనూరు, పుట్లూరు మండలాలు. ఈ పదవుల నియామకాల్లో యల్లనూరు మండలానికి ఎంత మేర న్యాయం జరిగిందో ప్రస్తుత పరిస్థితిని బట్టి చూస్తే అర్థమవుతోంది. బుక్కరాయసముద్రం, గార్లదిన్నె, నార్పల మండలాలకే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చేలా నామినేటెడ్ పదవులలో అవకాశాలు కల్పించారు. మరి యల్లనూరు, పుట్లూరు మండలాల నేతలు చేసిన పాపం ఏంటి...? ఈ మండలాల నాయకుల ఏమైన అసమర్థులా...! ప్రాణాలు పణంగా పెట్టి కష్టించిన వారిని గుర్తించేవారు లేరా...? 2019ఎన్నికలలో ఈ రెండు మండలాలు వైసీపీకి అత్యధిక మెజార్టీని అందజేశాయి. కానీ 2024 ఎన్నికలలో మాత్రం ఆ మెజార్టీని పూర్తిగా బద్దలు కొట్టేలా ఈ రెండు మండలాల నేతలు శక్తి వంచన లేకుండా పార్టీ కోసం పనిచేశారు. అయితే కష్టించిన వారిని గుర్తించేండంలో నేతలు పూర్తిగా విఫలమయ్యారని చెప్పవచ్చు. ప్రతిపక్షంలో కష్టపడ్డ వారిని గుర్తించిన రాబిన్ టీం ఇప్పుడు ఎక్కడ....?.. నాడు ప్రతిపక్షంలో టూ మెన్ కమిటీ సభ్యులు సైతం మేమున్నామంటూ ఈ మండల నాయకులను వాడుకొని వదిలేశారని, ప్రస్తుతం వారి సాధక బాధలను





కూడా వినే స్థితిలో వారు లేరన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తమ స్వలాభం కోసం వాడుకున్నారని, ప్రస్తుతం నామినేటెడ్ పదవులలో సైతం వారి అనుచరులకే న్యాయం జరుగుతొందన్న చర్చ లేకపోలేదు. ఇటీవల జెసి ప్రభాకర్ రెడ్డి సైతం ఏదైనా సాధకబాధలు ఉంటే టూ మెన్ కమిటీకి చెప్పుకోవాలని, ఎమ్మెల్యే పై విమర్శలకు దిగితే తాను రంగంలోకి దిగుతానంటూ హెచ్చరించడం కూడా కార్యకర్తల ఇక్కడి కార్యకర్త దీనస్థితిని అద్దం పడుతోంది. మరి ఈ మండలాల నాయకుల కష్టాన్ని గుర్తించేది ఎవరు....? అధిష్టానం మాత్రం ఎమ్మెల్యేలకే అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో ఈ రెండు మండలాలు నేత పరిస్థితి అగమ్యోచరంగా మారిందని చెప్పవచ్చు. మచ్చుకు పుట్లూరు మండలం నుండి చంద్రదండు ప్రకాష్ నాయుడుకు మాంసపుకృత్తుల శాఖ చైర్మన్ పదవి మినహా ఈ రెండు మండలాల వారికి ఏ ఒక్క పదవి దక్కలేదు. ఆయన కూడా జిల్లా కేంద్రంలో నివాసం ఉండడం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలకు చంద్రదండు పేరుతో అధిక ప్రాధాన్యత ఇస్తుండడంతోనే పార్టీ అధిష్టానం ఆయనకు పదవి ఇచ్చిందన్న చర్చ లేకపోలేదు. మరి ఈ రెండు మండలాల నాయకులను ఎమ్మెల్యే, ఎంపీ ఓటర్లగా మాత్రమే చూస్తున్నారో ఎమో వారికే తెలియాలి మరి. ప్రతిపక్షంలో మీరు పడ్డ కష్టాన్ని ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి అంటూ వారిని నమ్ముకున్న కార్యకర్తలు మండల నాయకులపై దుమ్మెత్తి పోస్తున్నారన్న చర్చ లేకపోలేదు. ఏది ఏమైనా జీవచ్చవాలుగా ఉన్న ఈ రెండు మండలాల నేతలకు జీవం పోసే నాయకుడు ఎవరో వేచి చూడాలి మరి

## డబ్బుతోనే పదవులా....?

డబ్బుతోనే పదవులు అంటున్న నేతలు... పార్టీ అధికారంలోకి రానంతవరకు కష్టపడ్డ వారికే పదవులు ఉంటాయని ఇందులో ప్రధానంగా బూత్ కమిటీ, యూనిట్ ఇన్చార్జ్, క్లస్టర్ ఇన్చార్జిలు, అనంతరం అనుబంధ సంఘాలలో పనిచేసిన వారికి అత్యధిక ప్రాధాన్యత ఉంటుందంటూ నేతలు మాటలు గాలి మాటలు అంటూ ఆ పార్టీ నేతలు బహిరంగ విమర్శ చేస్తున్నారు. నిజంగా కష్ట పడ్డ వారిని గుర్తించడంలో నేతలు విఫలమయ్యారు అన్నది జగమెరిగిన సత్యం. ఇప్పటివరకు ఈ ఆరు మండలాల్లో ఎంపికైన నేతల్లో ఇద్దరు ముగ్గురు మినహా అందరూ డబ్బు, నేతల అండదండలతోనే పదవులు పొందారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వాపును చూసి బలుపు అనుకుంటున్న నేతల్లారా రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎవరి బలం ఎంతో గుర్తించండి లేకుంటే మిగిలేది గుండా సున్నా మాత్రమే తస్మాత్ జాగ్రత్త అంటూ ఇక్కడి కార్యకర్తలు బహిరంగంగా హెచ్చరిస్తున్నట్లు సమాచారం. మండలాల వారీగా పదవులు పొందిన వారి వివరాలు.

## సింగనమల మండలంలో

మార్కెట్ యార్డ్ చైర్మన్ గా దండు శ్రీనివాసులు, నాయి బ్రాహ్మణుల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా ఆదినారాయణ , ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు గా అనిల్ కుమార్ గార్లదిన్నె మండలంలో... ముంతిమడుగు కేశవరెడ్డి ఎడిసిసి చైర్మన్ నార్పల మండలంలో వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా కుల్లాయప్ప బుక్కరాయ సముద్రం... జనసేన పార్టీకి చెందిన ఈశ్వర్ బోయ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా నియమితులయ్యారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



పుట్టపర్తి , **సెప్టెంబర్ 08 నేషనలిస్ట్ హబ్ న్యూస్ :** తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను.. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తోపాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ , ఇంఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ,డిపివో సమత హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..

(1) ధర్మవరం మండలం సిసి కోట గ్రామానికి చెందిన టి సూర్యనారాయణ తన భార్యకు ఆరోగ్యం సరిగా లేదని చెవుడని సదరం కార్యక్రమం ద్వారా సర్టిఫికెట్ పొంది ఉన్నానని తన భార్య పేరు మీద వికలాంగ పెన్షన్ మంజూరు చేయాలని కోరియున్నారు.(2) ధర్మవరం మండల కేంద్రానికి చెందిన ఏ. లక్ష్మీదేవి తన భర్త ఆరోగ్యం సరిగా లేక చనిపోయారని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసి ఇప్పించాలని అభ్యర్థించారు.ఈ రోజు కార్యక్రమంలో పుట్టపర్తి-62 , పెనుకొండ-91, ధర్మవరం-44, మరియు కదిరి-36 అర్జీలు, మొత్తం 233 అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు.

# దీపావళికి ముందే రైతులకు శుభవార్త అందుతుందా? పీఎం కిసాన్ 21వ విడత ఎప్పుడు?

%ూవీ ఖఱయిఖఅ ూఎష్ట్రవఎవ%: ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి కొన్ని ముఖ్యమైన పనులు పూర్తి చేయాలి. మీరు ఇంకా %వ-ఖ్జ%తోపాటు భూమి ఉన్నట్లు ధృవీకరణను పూర్తి చేయకపోతే మీ వాయిదాలు నిలిచిపోయే అవకాశం ఉంది. అలాగే మీ బ్యాంక్ ఖాతాను ఆధార్ కార్డుకు.. వ్యవసాయం అనేది భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఒక పెద్ద భాగం. దేశ జనాభాలో ఎక్కువ మంది గ్రామాల్లో నివసిస్తున్నారు. అలాగే వ్యవసాయంతో ముడిపడి ఉన్నారు. కానీ రైతులు తరచుగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవలసి ఉంటుంది. రైతులకు ఆర్థికంగా సహాయం చేయడానికి భారత ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన అనే గొప్ప పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇది కూడా చదవండి: %ఎఱతీఖ్రీ ఎఱఎవశీ%: కొడుకు అమ్మయిలతో స్టేజీపై డ్యాన్స్.. అంతలో తల్లి ఏం చేసిందో చూస్తే నవ్వుకుంటారుఈ పథకం కింద ప్రభుత్వం ప్రతి సంవత్సరం రైతులకు 6 వేల రూపాయల సహాయం అందిస్తుంది. ఈ డబ్బు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు మూడు విడతలుగా, అంటే ప్రతి నాలుగు నెలలకు 2 వేల రూపాయల వాయిదాలలో జమ అవుతుంది. ఇప్పటివరకు దేశంలోని కోట్లాది మంది రైతులు ఈ

# అధికారులకు మైక్రో ప్లానింగ్ ఉండాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**



అనంతపురం,**సెప్టెంబర్ 08 నేషనలిస్ట్ హబ్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో డిఆర్డిఏ, మెప్మా, డ్వామా శాఖల అధికారులు, కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో మొబిలైజేషన్ జాగ్రత్తగా చేయాలన్నారు. ఈ విషయమై కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి మానిటర్ చేయాలని, మండలానికొక మానిటరింగ్ అధికారిని ఏర్పాటు చేయాలన్నారు. సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలో పాల్గొనేందుకు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 63 మండలాల నుంచి పెద్దఎత్తున ప్రజలు వస్తున్న నేపథ్యంలో ప్రతి బస్సు, ప్రతి గ్రామం నుంచి ప్రణాళిక తయారు చేయాలన్నారు. అనంతపురం వచ్చాక పార్కింగ్ స్థలాల్లో బస్సులు ఎక్కడికి వెళ్లాలి అనేది మ్యాప్ అయితే అక్కడికి వెళ్లాలని, ఇందుకోసం మైక్రో ప్లానింగ్ ఉండాలన్నారు. ఆయా మండలాల నుంచి ఏ సమయానికి బస్సు బయలుదేరాలి అనేది ముందుగానే గుర్తించాలని, అందరు అధికారులు కలిసికట్టుగా పని చేయాలని ఆదేశించారు. ఏ పార్కింగ్ లొకేషన్ ఎక్కడెక్కడ అనేది వారికి తెలియజేయాలని, వారికి కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే అందరూ దిగేలా చూడాలన్నారు. అందరూ కలిసి వచ్చి కలిసి వెళ్లేలా ఎప్పటికప్పుడు సూచనలు అందించాలన్నారు. సభలో పాల్గొనేందుకు వచ్చే ప్రజలు ఏం చేయాలి.. ఏం చేయకూడదు అనేది అందరికీ తెలియజేయాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్వో ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, డిఆర్డిఏ పిడి శైలజ, డ్వామా పీడీ సలీం బాషా, మెప్మా పీడీ విశ్వ జ్యోతి, ఆయా శాఖల అధికారులు, కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పార్కింగ్ స్థలాల్లో ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**



అనంతపురం, **సెప్టెంబర్ 08 నేషనలిస్ట్ హబ్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో సోమవారం సాయంత్రం నగరంలోని అనంతపురం - బెంగుళూరు జాతీయ రహదారిలో గ్రీన్ చిల్లీ రెస్టారెంట్ దగ్గరలో, వైఎస్ శివారెడ్డి అర్బన్ కౌంటీ, ప్రసన్నాయనపల్లి రైల్వేస్టేషన్ పక్కన, తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న పలు పార్కింగ్ స్థలాలలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పార్కింగ్ స్థలాల్లో ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని, పార్కింగ్ ప్రాంతాలకు ఎంపిడిఓలను, మండల సర్వేయర్ లను, విలేజ్ సర్వేయర్ లను నియమించాలన్నారు. పార్కింగ్ స్థలాల్లో మార్కింగ్ చేయాలని, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, శుభ్రం చేయాలని, రోలింగ్ చేయడం, పోల్స్ తొలగించడం, లెవెలింగ్, ఎంట్రీ, ఎగ్జిట్ ఏర్పాటు చేయాలని, మార్కింగ్ చేయడం వేగంగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, పీఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, సర్వే ఎడి రూప్ల నాయక్, తహసీల్దార్ హరికుమార్, మండల సర్వేయర్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

# బంగారం ధర రూ.1,25,000లకు పెరగనుందా? ఆందోళన రేపుతున్న బ్యాంకు రిపోర్ట్!

%+శీశ్రీఎ =ఖ్వ%: 2025లో ఇప్పటివరకు ప్రపంచ బంగారం ధరలు దాదాపు 33 శాతం పెరిగాయని నివేదిక హైలైట్ చేస్తుంది. దీనికి %ఖూ% ఫెడరల్ రిజర్వ్ ద్రవ్య సడలింపు అంచనాలు, యూఎస్ ఆర్థిక వ్యవస్థపై నిరంతర సంస్థాగత ఆందోళనలు మద్దతు ఇస్తున్నాయి. 2025 మిగిలిన.. బంగారం ధరలను చూస్తే ఇప్పట్లో తగ్గేటట్లు కనిపించడం లేదు. రోజురోజుకు పరుగులు పెడుతోంది. ఒకప్పుడు రూ.90 వేల వరకు ఉన్న బంగారం ధర.. ఇప్పుడు ఏకంగా లక్షా దాటేసింది. పది గ్రాములకు రూ. 99,500 నుండి రూ. 110,000 వరకు ట్రేడవుతుందని, 2026 ప్రథమార్థంలో రూ. 110,000 నుండి రూ. 125,000 వరకు పెరుగుతుందని ఐసిఐసిఐ బ్యాంక్ ఎకనామిక్ రీసెర్చ్ గ్రూప్ పరిశోధన నోట్ తెలిపింది. ఇది కూడా చదవండి: ఆన్‌లైన్ షాపింగ్ ప్రియులకు శుభవార్త.. గ్రేట్ ఇండియా ఫెస్టివల్ తేదీని ప్రకటించిన అమెజాన్ 'మా అంచనాల కంటే అమెరికా డాలర్ తో పోలిస్తే ఇండియన్ రూపాయి భారీగా క్షీణించిన స్థాయిలో ట్రేడ్ అయినట్లయితే అంచనాలకు మించి ముప్పు మరింతగా ఉండే అవకాశం ప్రమాదం ఉంది. ఈ కాలానికి డాలర్‌తో రూపాయి మారక విలువ సగటున 87.00 %-% 89.00 మధ్య ఉంటుందని అంచనా వేశాం' అని నివేదిక పేర్కొంది.